




# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 176, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 సోమవారం - 16 - సెప్టెంబర్ - 2024 , వెల రూ.2/-


## అక్కగా వచ్చా, సీఎంగా కాదు

నిరసన శిబిరంలో వైద్యులతో మమతా బెనర్జీ



కోల్‌కతా: ఆర్జీ కర్ ఆసుపత్రిలో వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయమైన 'స్వస్థ్ భవన్' ఎదుట నిరసనలు తెలుపుతున్న జూనియర్ వైద్యుల శిబిరాన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనూహ్యంగా సందర్శించారు. జూనియర్

## తమిళనాడుకు దిగ్గజ కంపెనీలు..

## రూ.7618 కోట్ల పెట్టుబడులు


గత కొన్ని రోజులుగా అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శనివారం స్వదేశానికి తిరిగి వచ్చారు.



గత కొన్ని రోజులుగా అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శనివారం స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ

## ముంబైలో అగ్ని ప్రమాదం.. 13 మందికి గాయాలు

మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఘట్కోపర్ ప్రాంతంలోని ఏడంతస్తుల భవనంలో .ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.



మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఘట్కోపర్ ప్రాంతంలోని ఏడంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మంటలను అదుపులోకి

## కడియం.. దమ్ముంటే రాజీనామా చేయ్



- తెలంగాణలో రాక్షస పాలన నడుస్తోందన్నారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య. కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదు.
- ప్రజలను పీడించే, హింసించే పాలన అంటూ ఘాటు విమర్శలు చేశారు.
- పార్టీ మారిన నేతలకు దమ్ముంటే వెంటనే రాజీనామా చేసి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు.

జనగామ: తెలంగాణలో రాక్షస పాలన నడుస్తోందన్నారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య. కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదు.. ప్రజలను పీడించే, హింసించే పాలన అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ మారిన నేతలకు దమ్ముంటే వెంటనే రాజీనామా చేసి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు.కాగా, స్టేషన్ ఘనపూర్‌లో శనివారం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. అనంతరం,

# పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాము

18 కోట్ల పరిహారం పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి.. అడ్లూరి చొరవతో విడుదలైన పరిహారం

ఎల్లంపల్లి ప్రాజెక్టు లో నష్టపోయిన నిర్వాసితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది.

ఈ మేరకు నిర్వాసితులకు ధర్మారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా పరిహారం నిర్వాసితులకు అందజేశారు.



వెల్గటూర్ : ఎల్లంపల్లి ప్రాజెక్టు లో నష్టపోయిన నిర్వాసితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో చెగ్యామ్ నిర్వాసితుల పెండింగ్ పరిహారమైన రూ.18 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.ఈ మేరకు నిర్వాసితులకు ధర్మారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా పరిహారం నిర్వాసితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయిన 125 కుటుంబాలకు పరిహారం కోసం ఏళ్ల తరబడి నిరీక్షించారన్నారు. గత ప్రభుత్వం పరిహారం గురించి అసలే పట్టించుకోలేదని ఆరోపించారు.నిర్వాసితుల పక్షాన పోరాడిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన

## వందశాతం అడ్మిషన్ వచ్చేలా చర్యలు తీసుకుంటాం



- గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనుకుంటున్నది.
- గత ప్రభుత్వంలో ఎన్ఆర్ఐ సెల్ మాత్రమే ఉంటే ఇప్పుడు మాత్రం వారి వెల్ఫేర్ కోసం బోర్డును ఏర్పాటు చేసే దిశగా కసరత్తు మొదలైంది.
- గత కొన్ని వారాలుగా గల్ఫ్ కార్మిక సంక్షేమ సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్న ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది.

గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనుకుంటున్నది. గత ప్రభుత్వంలో ఎన్ఆర్ఐ సెల్ మాత్రమే ఉంటే ఇప్పుడు మాత్రం వారి వెల్ఫేర్ కోసం బోర్డును ఏర్పాటు చేసే దిశగా కసరత్తు మొదలైంది.గత కొన్ని వారాలుగా గల్ఫ్ కార్మిక సంక్షేమ సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్న ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది. బతుకుతెరువు కోసం తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్ళిన తర్వాత అక్కడ పడుతున్న బాధతలు, వేర్వేరు కారణాలతో అక్కడ మృతి చెందే ఘటనలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారి కుటుంబాలను ఆదుకోడానికి ఈ బోర్డును ఏర్పాటు చేయనున్నది. దీని పనితీరు, అనుసరించాల్సిన విధివిధానాలకు సంబంధించి ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. రానున్న రోజుల్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న సంఘాల ప్రతినిధులతో లోతుగా చర్చలు జరిపనున్నట్లు తెలిపారు.ఇప్పటికే మృతుల కుటుంబాలకు తలా రూ. 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యావకాశాలను కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు. గతంలో చనిపోయిన వారి కుటుంబాలు కూడా ఇప్పటికీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, పేదరికంతో బాధపడుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చిన సంఘాల ప్రతినిధులు ఆ కుటుంబాలకు కూడా తలా లక్ష రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాలను ఇవ్వాల్సిందిగా మంత్రికి సూచించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు స్వీకరించడానికి నిర్వహించిన సమావేశంలో ఈ ప్రతిపాదనలు రాగా ప్రభుత్వంతో

## దేశ నిర్మాణంలో కీలక పాత్ర ఇంజినీర్లదే



దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర చాలా గొప్పదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పేర్కొన్నారు.

ఆనకట్టలు, రహదారులు, వంతెనలు నిర్మించి దేశ ప్రగతిని పరుగులు పెట్టించారని తెలిపారు.

దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర చాలా గొప్పదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పేర్కొన్నారు.ఆనకట్టలు, రహదారులు, వంతెనలు నిర్మించి దేశ ప్రగతిని పరుగులు పెట్టించారని తెలిపారు. తమ వృత్తికి వన్నె తెచ్చే విధంగా ఇంజినీర్లుపనిచేయాలని కోరారు. ఇంజినీర్లకు వాహన సదుపాయం, పెండింగ్లో ఉన్న డిఏపిఆర్సి, పదోన్నతులు వంటి అంశాలను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్‌లో శనివారం జరిగిన పంచాయతీరాజ్

## హ్యాట్రిక్ విక్టరీతో ఆశీర్వదించండి

కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రజాసేవ చేసేందుకు తనను ఆశీర్వదించిన ప్రజలు హర్యానా లోనూ బీజేపీ కి 'హ్యాట్రిక్' విజయాన్ని అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు.



న్యూఢిల్లీ: కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రజాసేవ చేసేందుకు తనను ఆశీర్వదించిన ప్రజలు హర్యానా లోనూ బీజేపీ కి 'హ్యాట్రిక్' విజయాన్ని అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర

## హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారు



- శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం పేరుతో మోసాలు చేశారని మండిపాటు
- హరీశ్ రావు చేసిన మోసాలు ఒక్కటొక్కటి బయటకు వస్తున్నాయన్న మంత్రి
- మదర్ డైరీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్లు, కొండా సురేఖకు విజ్ఞప్తి
- గెలిచిన డైరెక్టర్లకు ఎన్నికల అధికారితో కలిసి మంత్రి సర్టిఫికెట్లను అందించారు.

శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం పేరుతో హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. శ్రీజ పాల ఉత్పత్తి

## ఆ అధికారులను సస్పెండ్ చేస్తారో, తొలగిస్తారో...

## దమ్ముంటే రేవంత్ రెడ్డి ఓ నిర్ణయం తీసుకోవాలి

ఆదర్శ్ నగర్‌లో 75 ఇళ్లను కూల్చేశారని మండిపాటు

పేద ప్రజల కడుపు కొట్టడానికి ముఖ్యమంత్రి అయ్యావా? అని నిలదీత

రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డల కడుపు కొడుతున్నారని ఆగ్రహం

దుష్ట సంప్రదాయాలకు తెరలేపుతున్న రేవంత్ రెడ్డి

పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేస్తే.. కేసీఆర్‌కు పేరొస్తుందని రేవంత్ రెడ్డికి భయం



గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాను చిత్తు కాగితంలా చూసి... విలువ ఇవ్వని అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని, వారిని సస్పెండ్ చేస్తారో... తొలగిస్తారో... కానీ దమ్ముంటే ముఖ్యమంత్రి ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ్ నగర్‌లో కొన్ని రోజుల క్రితం పేదలు, దివ్యాంగులకు చెందిన 75 ఇళ్లను అధికారులు కూల్చివేశారు. ఈ ఘటనపై మహబూబ్ నగర్‌లో కేటీఆర్ మాట్లాడుతూ... పేద ప్రజల కడుపు కొట్టడానికి

## అది నెహ్రూ కుటుంబం డీఎన్ఏలోనే ఉంది



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..భారత్‌లో మీడియా స్వేచ్ఛ గురించి

## వారిని సరిగ్గా చూసుకున్నప్పుడే దేశ ప్రగతి సుభిక్షం



వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న పరిస్థితుల్లో రైతుల కష్టాలను తీర్చడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ సంక్షేమానికి, అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని వ్యవసాయ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు.

# అక్కగా వచ్చా, సీఎంగా కాదు

వైద్యులతో నేరుగా మాట్లాడి, వారిని విధుల్లోకి చేరాలని కోరారు. ముఖ్యమంత్రిగా తాను ఇక్కడకు రాలేదని, ఒక సోదరిగా వచ్చానని, బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నానని మమతా బెనర్జీ చెప్పారు"రోడ్లపై మీరు నిరసనలు చేస్తుంటే నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. మీ డిమాండ్లను అధ్యయనం చేస్తాను. దోషులను తేలిన వారిపై చర్యలు తీసుకుంటాను. ఏ ఉద్దేశంతో మీరు నిరసనలు చేస్తున్నారో నేను అర్థం చేసుకున్నాను. నేను కూడా స్టూడెంట్‌గా లీడర్‌గా ఉద్యమాల్లో పాల్గొన్నా. మీకు తప్పనిసరిగా న్యాయం చేస్తాను. సీనియర్లు (వైద్యులు) మీ అసిస్టెన్స్ లేకుండా పని చేయలేరు. విధుల్లో చేరాల్సిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. నామీద నమ్మకంతో చర్చలకు రండి. మీ మీద ఎలాంటి చర్యలు తీసుకోనని హామీ ఇస్తున్నాను" అని వైద్యులకు సీఎం భరోసా ఇచ్చారు.

**ఇదే చివరి ప్రయత్నం**

చర్చలతో సమస్యను పరిష్కరించేందుకు తాను చాలా రోజులుగా ఎదురుచూస్తున్నానని, భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ తాను ఇక్కడకు వచ్చానని జూనియర్ వైద్యులకు మమతా బెనర్జీ నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. సమస్యను పరిష్కరించడానికి ఇదే తన చివరి ప్రయత్నమని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై చర్చ జరిగేంత వరకూ రాజీపడేది లేదని జూనియర్ వైద్యులు చెప్పడంతో మమతా బెనర్జీ అక్కడి నుంచి నిష్క్రమించారు.

## తమిళనాడుకు దిగ్గజ కంపెనీలు రూ.7618 కోట్ల పెట్టుబడులు

పర్యటనలో సుమారు రూ. 7618 కోట్ల విలువైన 19 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో 11,516 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అన్నారు.వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం.. తమిళనాడులోని తిరుచ్చి, మధురై మొదలైన ప్రాంతాల్లో ఫ్యాక్టరీలు ఏర్పడుతాయని.. ఫోర్డ్ కంపెనీ మళ్ళీ తన ఉత్పత్తిని రాష్ట్రంలో ప్రారంభిస్తుందని సీఎం స్టాలిన్ వెల్లడించారు.

**అవగాహన ఒప్పందాలు**

రూ.100 కోట్ల పెట్టుబడితో హెూసూర్‌లో లేటెస్ట్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలిమాటిక్స్ తయారీ యూనిట్‌ను స్థాపించడానికి ఆర్జీబీఎస్ఐతో ఒప్పందం., రాక్‌వెల్ ఆటోమేషన్ కంపెనీ కాంచీపురంలో రూ. 666 కోట్ల పెట్టుబడితో దాని తయారీని విస్తరించనుంది. దీని ద్వారా దాదాపు 365 ఉద్యోగాలు లభిస్తాయి., లింకన్ ఎలక్ట్రిక్, విషయ్ ప్రెసిషన్, విస్టన్‌లతో రూ.850 కోట్ల విలువైన ఎంఓయూలు, డెవలప్‌మెంట్ అండ్ గ్లోబల్ సపోర్టు సెంటర్‌ను రూపొందించడానికి ట్రిలియంట్‌తో రూ. 2000 కోట్ల అవగాహనా ఒప్పందం, తమిళనాడులో ర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ల్యాబ్‌లను ఏర్పాటు చేసేందుకు గూగుల్‌తో ఎంఓయూ, రూ. 200 కోట్ల ఆర్%డ%డీ ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణ కోసం బహుళజాతి పవర్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఈటన్‌తో ఒప్పందాలు, చెంగల్‌పట్టు జిల్లాలో ఎలక్ట్రోలైజర్‌లు అండ్ గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి ఓహ్మియంతో కొత్త ఫ్యాక్టరీ స్థాపనకు ఒప్పందం , రూ. 900 కోట్ల పెట్టుబడి కోసం నోకియా, పేపాల్, ఈల్డ్ ఇంజినీరింగ్ సర్వీసెస్, మైక్రోచిప్, ఇన్ఫింక్స్ హెల్త్‌కేర్ అండ్ అప్లైడ్ మెటీరియల్స్ అనే ఆరు ప్రముఖ ప్రపంచ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు.

## ముంబైలో అగ్ని ప్రమాదం.. 13 మందికి గాయాలు

తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాయి.ఈ ప్రమాదంలో 13 మంది వ్యక్తులు గాయపడగా.. వారిని సమీప ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. మొత్తం.. 90 మందికి పైగా ప్రజలను సురక్షితంగా రక్షించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ప్రస్తుతం విచారణ జరుపుతున్నారు.ఘట్కోపర్ ఈస్ట్‌లోని రమాబాయి అంబేద్కర్ నగర్ మగస్వర్గియ హౌసింగ్ సొసైటీలో ఈ మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన 90 మంది బిల్డింగ్ మెట్ల ద్వారా సురక్షితంగా బయటకు వచ్చారు. ఈ ప్రమాదంలో 13 మంది గాయపడ్డారని ముంబై అగ్నిమాపక దళం తెలిపింది. వారిని రాజావాడి ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు.

## కడియం.. దమ్ముంటే రాజీనామా చేయ్

ఆయన మీడియాతో మాట్లాడుతూ..'రేవంత్ రెడ్డి కాంగ్రెస్ గూండాలను ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నాడు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధం చేసి ప్రభుత్వం పక్షపాత ధోరణిని అవలంభించింది. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం. దాడి చేసిన గుండాలను అరెస్టు చేసి, చర్యలు తీసుకోవాలి. మాజీ మంత్రి అని కూడా చూడకుండా హరీష్ రావును తీసుకెళ్లడం దారుణం. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన శాంతియుతంగా జరిగింది.కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు.. ప్రజలను హింసించే పాలన. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ క్షీణించిపోయింది. 1985లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్టా ఫిరాయింపుల చట్టం తీసుకువచ్చారు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని మొన్న ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా చేర్చారు. పార్టీ ఫిరాయించిన వారిని రాళ్లతో, కోడి గుడ్లతో కొట్టండని రేవంత్ రెడ్డే చెప్పారు. నాడు తెలంగాణ ఆకాంక్ష కొరకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచాను.నైతిక విలువలు, అభివృద్ధి అంటున్న కడియం శ్రీహరి ముందు రాజీనామా చేయాలి. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా.. హైకోర్టు బెంచ్, సుప్రీం కోర్టుకు వెళ్తా అనడం సిగ్గుచేటు. దమ్ముంటే రాజీనామా చేసి కాంగ్రెస్ గుర్తుపై గెలవాలి. జనరల్ డిగ్రీ కాలేజ్ తీసుకొస్తానని అనేక సార్లు చెప్పిన కడియం.. దీనిపై ఇప్పటి వరకు అతీగతీ లేదు. అభివృద్ధి కోసం పార్టీ మారిన కడియం.. స్టేషన్ ఘనపూర్‌కు చేసింది గుండు సున్నా. బీఆర్ఎస్ తెచ్చిన రైతుబంధును రైతుభరోసాగా మార్చారు. రైతుభరోసా లేకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు' అంటూ కామెంట్స్ చేశారు.

## హ్యాట్రిక్ విక్టరీతో ఆశీర్వదించండి

మోదీ కోరారు. హర్యానా ప్రజల ఉత్సాహాన్ని చూస్తే బీజేపీని తిరిగి గెలిపించాలనే కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పగలనని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కురుక్షేత్రలో జరిగిన ర్యాలీలో మోదీ శనివారంనాడు పాల్గొని ప్రసంగించారు.

**100 రోజులు కాకుండానే...**

రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న పలు నిర్ణయాలను మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. "లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపై రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు భారీ నిర్ణయాలు తీసుకుంటామని నేను వాగ్దానం చేశాను. ఇంకా 100 రోజులు కూడా పూర్తికాకుండానే రూ.15 లక్షల కోట్ల పథకాలను మా ప్రభుత్వం ప్రారంభించింది. పేద కుటుంబాలకు 3 లక్షల పక్కా గృహాలకు ఆమోదం తెలిపాం' అని మోదీ తెలిపారు.హర్యానాలో బీజేపీ ప్రభుత్వం పనితీరుతో పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్‌తో మోదీ పోల్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేసిందన్నారు. ఫలితంగా వేతనాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిరసలకు దిగుతున్నారని అన్నారు. కాగా, హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

## వారిని సరిగ్గా చూసుకున్నప్పుడే దేశ ప్రగతి సుభిక్షం


వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న పరిస్థితుల్లో రైతుల కష్టాలను తీర్చడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ సంక్షేమానికి, అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని వ్యవసాయ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాదికి రూపొందించిన బడ్జెట్‌లో మరే రంగం కంటే వ్యవసాయ రంగానికి అత్యధికంగా నిధులను కేటాయించిందని గుర్తుచేశారు. నాంపల్లిలోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో జరిగిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు హాజరై శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రైతుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయదారులు దేశానికి అన్నం పెట్టేవారని, వారిని ప్రభుత్వాలు సరిగ్గా చూసుకున్నప్పుడే దేశ ప్రగతి సుభిక్షంగా ఉంటుందన్నారు.తెలంగాణలో పట్టణ జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ వారంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చినవారేనని చైర్మన్ పోచారం శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు. ఇప్పటికీ రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగంతో పాటు దాని అనుబంధ రంగాల నుంచి వస్తున్న ఆదాయం ఎక్కువగానే ఉన్నదని గుర్తుచేశారు. గతంలో వ్యవసాయ మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఇప్పుడు వ్యవసాయ కమిషన్ చైర్మన్‌గా ఆ రంగాన్ని అభివృద్ధి చేయడానికి, రైతుల కష్టాలను తొలగించడానికి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. రైతులకు ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా లేకపోయినా రైతు భరోసా, రుణమాఫీ, వరి పంటకు బోనస్, పంటల బీమా తదితర పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధాన నిర్ణయాన్ని తీసుకున్నదని గుర్తుచేశారు. వారికి సాగునీటి షవసరాలను తీర్చడానికి ఇరిగేషన్ రంగానికి కూడా బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వీలైనంత తొందరగా పూర్తిచేసి ఫలాలు రైతులకు అందేలా ప్రభుత్వం ప్రయత్నించడం సంతోషమన్నారు.

## హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారు



కేంద్రం హరీశ్ రావుకు బినామీగా ఉంది అని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. గెలిచిన డైరెక్టర్లకు ఎన్నికల అధికారితో కలిసి మంత్రి సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... హరీశ్ రావు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరుకు ఆరు స్థానాలు గెలుచుకుందన్నారు. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రుల్లో మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మదర్ డైరీ నుంచి అందే నెయ్యితో లడ్డూలు తయారయ్యేలా చూడాలని మరో మంత్రి కొండా సురేఖను కోమటిరెడ్డి కోరారు. వేములవాడ దేవస్థానం లడ్డూల తయారీకి కూడా మదర్ డైరీ నెయ్యిని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. మదర్ డైరీని ఇలా ఆదుకోవడం ద్వారా ఈ డైరీకి ఉన్న రూ.60 కోట్ల అప్పును త్వరగా తీర్చవచ్చని తెలిపారు. పాల ఉత్పత్తిలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మదర్ డైరీ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

# పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాము



తర్వాత తనతో పాటు ఉప ముఖ్యమంత్రి అయిన భట్టి విక్రమార్కను 18 సార్లు హైదరాబాద్ లో కలిసి చాకచక్యంగా సమస్య పరిష్కారానికి కృషి చేశారన్నారు. మరోవైపు మేజర్ సన్స్ కు ఇచ్చే పరిహారం గురించి త్వరలో పునరాలోచన చేస్తామని శ్రీధర్ బాబు నిర్వాసితులకు హామీ ఇచ్చారు. విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనలతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన గుండాటి జితేందర్ రెడ్డి, గోళ్ళ తిరుపతి, మద్దుల గోపాల్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, రంగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.తన పాదయాత్రలో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో సుమారు 85 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో భట్టి పాల్గొన్నారు.ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్ర ప్రజల మనసులను గెలుచుకునే విధంగా ప్రజా ప్రభుత్వ విధానంతో పని చేస్తుందని అన్నారు. అలాగే ప్రజలు కోరుకున్న తెలంగాణ లక్ష్యాలను చట్టాలుగా చేసి ప్రజా ప్రభుత్వం పాలన అందిస్తుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 9నెలల్లోనే పెద్దపల్లి జిల్లాలో సుమారు 11 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని.. పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేస్తామని తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు.తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడటం ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అలాగే, బాధ్యత గల శాసనసభ్యులు బజారు మీదకు వచ్చి తన్నుకోవడం బాధ కలిగించిందన్నారు. బీఆర్ఎస్ నేతల తన్నులాట నేపథ్యంలో తమ ఉనికి కోసం బీజేపీ డ్రామాలాడుతోందన్నారు.కాగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రజాస్వామ్య ంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. బీఆర్ఎస్ నేతలు అలాగే రోడ్ల మీదకు వచ్చి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వ ఏం చేయాలో అది చేస్తుంది. గత ప్రభుత్వం బీఆర్ఎస్.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హెూదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ళ మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు.

**అసెంబ్లీలో ప్రతిపక్ష గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం.**

ప్రతిపక్ష నేతలు అంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో, ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. ప్రతిపక్షంపై కక్ష తీర్చుకోవాలని మాకు లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత. ఇద్దరు ఎమ్మెల్యేల తగాదా వెనుక కాంగ్రెస్ పెద్ద తలకాయ ఉందని బీజేపీ ఆరోపించడం అర్థరహితం. బీజేపీ కేవలం తమ ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతుంది' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# వందశాతం అడ్మిషన్ వచ్చేలా చర్యలు తీసుకుంటాం



చర్చించి విధాన నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతోనూ సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ (వేములవాడ ఎమ్మెల్యే) ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో రూపొందిన గల్ఫ్ బాధితులకు సంబంధించిన ఐదు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం నియమించే సలహా కమిటీలో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు సభ్యులుగా నియమించాలని, ఇందుకోసం జీవోను విడుదల చేయాలని మంత్రికి సూచించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ప్రతీ మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న 'ప్రజావాణి'లో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసీ ప్రజావాణి పేరుతో ప్రత్యేక కౌంటర్ పెడితే బాగుంటుందని సూచించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి... దానితో పాటే గురుకుల పాఠశాలలో, కళాశాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 100% అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా కోసం కటాఫ్ డేట్‌పై వచ్చిన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాలతో పాటు ఇటీవల సింగపూర్, మలేషియా కార్మికులూ ఇబ్బందులు పడుతున్నారని ఆ సంఘాల ప్రతినిధులు సూచించారు.తెలంగాణలో 150 ట్రేడ్ లైసెన్స్ కలిగిన మాన్‌పవర్ ఎక్స్ పోర్ట్ కంపెనీలు ఉన్నాయని, సెట్విన్, టాంకాం (తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ), 'న్యాక్' లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రికి వారు సూచించారు. ఏజెన్సీల పేరుతో జరిగే మోసాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే భౌతికకాయాలను తీసుకు రావడానికి వారం రోజులకు పైగా సమయం పడుతున్నదని, 48 గంటల్లోనే తెచ్చేలా చూడాలన్నారు. దేశంలోనే బెస్ట్ గల్ఫ్ పాలసీ కేరళలో ఉన్నదని, దానిని స్టడీ చేయాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కేరళలో జీడీపీకి గల్ఫ్ కార్మికుల ద్వారా గణనీయమైన రెవెన్యూ వస్తున్నదని, తెలంగాణలో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగాలని సూచించారు.

# దేశ నిర్మాణంలో కీలక పాత్ర ఇంజినీర్లదే



డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. దేశ మొట్టమొదటి సివిల్ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా ఇంజినీర్లు అంతా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ దేశ అభివృద్ధిలో ఇంజినీర్లు పోషించిన పాత్రను వివరించారు. ఎన్నో ఆనకట్టలకు కూలీలతో పాటు ఇంజినీర్లు కూడా రాళ్ళేతారని, వారి కృషి ఫలితంగానే ఆహార సంక్షోభం వంటి ఎన్నో సంక్షోభాలను ఈ దేశం అధిగమించగలిగిందని చెప్పారు. మరి ముఖ్యంగా సివిల్ ఇంజినీర్లు లేకపోతే మనదేశంలో ఈ స్థాయి అభివృద్ధి జరిగేది కాదని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలను పెంచేలా ఇంజినీర్లు పనిచేయాలన్నారు. ఒకప్పుడు 20 ఏండ్ల పాటు భద్రంగా ఉండే సిసి రోడ్లు, ఇప్పుడు చిన్నపాటి వర్షానికే దెబ్బ తినడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణం, నిర్వహణలో సివిల్ ఇంజినీర్లు కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించాలని కోరారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని చెప్పారు. వర్షాలు వరదల నేపథ్యంలో దెబ్బతిన్న రహదారులను మెరుగుపరిచే విషయంలో ఇంజినీర్లంతా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.రోడ్ల మరమ్మతుల కోసం అవసరం అయితే అధిక సమయాన్ని కేటాయించేందుకు కూడా సిద్ధపడాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని గ్రామాల్లో రహదారి, రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. వృత్తికి వన్నె తెచ్చేవారినే చరిత్ర గుర్తు పెట్టుకుంటుందని, అందుకే సుప్రసిద్ధ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజినీర్స్ డే గా సెలబ్రేట్ చేసుకుంటామని పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా ఇంజినీర్లు అంతా జాతి నిర్మాణానికి పునర్ అంకితం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈఎన్సీ కనకరత్నం, ఇతర ఉన్నతాధికారులు, పంచాయతీ శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఆ అధికారులను సస్పెండ్ చేస్తారో, తొలగిస్తారో దమ్ముంటే రేవంత్ రెడ్డి ఓ నిర్ణయం తీసుకోవాలి

సీఎం అయ్యావా? అని ధ్వజమెత్తారు.ఆ ఇండ్లు పేదవాళ్లవి, దివ్యాంగులవి అనే సోయి లేకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పదిహేను రోజుల క్రితం ఇళ్లను కూల్చారని విమర్శించారు. దివ్యాంగులనే ఇంగితజ్ఞానం లేకుండా వారి నివాసాల పైకి బుల్డోజర్లను పంపించి కూల్చేశారన్నారు. పాలమూరు బిడ్డల ఆశీర్వాదంతో సీఎంను అయ్యానని చెబుతున్న రేవంత్ రెడ్డి అదే పాలమూరు బిడ్డల కడుపు కొడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలు ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టుకుంటే కేసీఆర్ 58, 59 జీవో కింద రెగ్యులరైజ్ చేశారని, పేదవాళ్లకు లక్షల పట్టాలు అందించామన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పేదల ఇళ్లను కూల్చేసిందన్నారు. రేవంత్ రెడ్డికి సంస్కారం ఉంటే... పేదల పట్ల ప్రేమ ఉంటే... వెంటనే 75 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాలని డిమాండ్ చేశారు.హామీలు అమలు చేయాలని కోరితే దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా అని హైడ్రామాలు చేశారని విమర్శించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దుష్ట సంప్రదాయాలకు తెరలేపుతున్నారని, అవి ఆయన మెడకే చుట్టుకుంటాయని చెప్పారు. ఎన్ని డైవర్షన్‌లు చేసినా హామీల గురించి ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కొండాపూర్‌లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్.. ఎమ్మెల్యేను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. దాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే దాడులు చేస్తున్నారన్నారు. కౌశిక్ రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. పార్టీ మారిన వారు దమ్ముంటే రాజీనామా చేయాలని కోరారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్నారు.'ఫిరాయింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా ఉంది. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి ఉరి తీయాలన్నారు.. రాళ్లతో కొట్టాలన్నారు. ఇప్పుడు ఆయనే స్వయంగా కండువాలు కప్పుతున్నారు. పది మంది పోయారు.. ఎవరూ మిగలరని ప్రకటనలు చేస్తున్నారు. పార్టీ మారానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బహిరంగా ప్రకటించారు. ఆయనకే పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చారు. అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని కోరితే దాడిచేశారు. పోలీసు ఎస్కార్టు పెట్టి మరీ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయించారు. 20 బండ్లు పెట్టుకొని దాడికి వస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నది?. కౌశిక్ రెడ్డి కుటుంబానికి ఏదైనా జరిగి ఉంటే బాధ్యత ఎవరిది?. చేతగాని సీఎం, హెూం మంత్రి ఉండటం వల్లే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేశారు. అసలు హెూం మంత్రి ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. హైదరాబాద్‌లో కనీసం శాంతి భద్రతలు అదుపులో ఉంచలేకపోతున్నారు. హైకోర్టు తీర్పు తర్వాత మళ్లీ రూట్ మార్చారు.' అని కేటీఆర్ అన్నారు.అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పాలన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు పోరాటాలు కొత్తేమీ కాదన్నారు. అధికారం ఎవరికీ కొత్తకాదని చెప్పారు. పార్టీ మారిన పది మందిపై వేటు వేయాల్సిందేనన్నారు. కౌశిక్ ఇంటిపై దాడికి సహకరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ప్రజలు ఎదురు తిరిగారని చెప్పారు. ఈ హింసాయుతమైన పద్ధతులు గత పదేండ్లలో ఎక్కడా జరుగలేదని వెల్లడించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో డైవర్షన్ గేమ్‌లు కొనసాగుతున్నాయని తెలిపారు. వాటికి ప్రజలే సరైన సమాధానం ఇస్తారన్నారు. హైదరాబాద్ ప్రజలపై రేవంత్ పగబట్టాడని విమర్శించారు. ఒక్క సీటు కూడా కాంగ్రెస్‌కు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఈర్ష్య అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు.పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం 95 శాతం పూర్తి చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మిగిలిన 5 శాతం పనులు పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని, అందుకే ఆ పనులు నిలిపివేశాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతలను కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. వలసల జిల్లాగా పేరుపడ్డ పాలమూరును పచ్చగా చేయాలని చెప్పి పెండింగ్ ప్రాజెక్టులను శరవేగంగా రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కేసీఆర్ 8 లక్షల ఎకరాలకు నీళ్లు అందించారు. పాలమూరు జిల్లా శాశ్వతంగా ధాన్య భాండాగారంగా కావాలన్న ఉద్దేశంతో పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకున్నాం. కరివెన, ఉద్దండపూర్, ఏదుల, వట్టెం, నార్లపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయి. పూర్తి కావడమే కాకుండా కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నార్లాపూర్ వద్ద ఒక పంపు ఆన్ చేసి నీళ్లు వదిలారు. 95 శాతం పని పూర్తయింది. అక్కడక్కడ కాల్వల కోసం భూసేకరణ పని చేయాలి రేవంత్ రెడ్డి. కాల్వల భూసేకరణ కోసం ఆ టెండర్ మనమే పిలిచాం.. కానీ వీరు రద్దు చేశారు. కొల్లాపూర్ నుంచి జడ్చర్ల వరకు అన్ని పనులు పూర్తయ్యాయి. మిగిలిన 5 శాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వస్తాయి. నీళ్ల కోసం ఆశతో ప్రజలు ఉన్నారు. 95 శాతం పనులు పూర్తయిన పాలమూరు ఎత్తిపోతలను రేవంత్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదు..? ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తే కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయం ఉందా..? ప్రతి నీటి చుక్కలో కేసీఆర్‌ను చూసుకుంటారని భయపడుతున్నావా..? నీ బాధ.. భయం ఏంది..? పదేపదే పాలమూరు బిడ్డను అని చెప్పుకునే నీకు పాలమూరు మీద ఎందుకు ప్రేమ లేదని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.

**దొంగలు.. దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్టు..**

నిజంగా నీవు పాలమూరు బిడ్డవు అయితే దీనికి సమాధానం చెప్పు. హైదరాబాద్ నగరానికి తాగు నీరందించే సుంకిశాల ప్రాజెక్టు వద్ద ప్రమాదం జరిగింది. ఆ ప్రాజెక్టు పనులు చేపట్టిన మేఘా ఇంజినీరింగ్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ప్రతిపక్షంగా డిమాండ్ చేశాం. విచారణ చేయించండి.. ఒక్క వర్క్ కూడా ఇవ్వొద్దు అని చెప్పాం. అధికారుల మీద చర్యలు తీసుకుని వారిని బలి పశువులను చేయకండి అని కూడా చెప్పాం. ఇప్పటి వరకు మేఘా ఇంజినీరింగ్ మీద చర్య తీసుకోలేదు. ఇక నెల రోజుల కింద ఒక మాట చెప్పాను. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మేఘాకు కట్టబెడుతారని.. ఈ రోజు పొద్దున అదే వార్తలు వచ్చాయి.. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్టు.. రూ. 4350 కోట్ల ప్రాజెక్టును రూ. 80 కోట్ల నష్టం చేసినా మేఘా ఇంజినీరింగ్‌కు కట్టబెట్టారు. రూ. 4350 కోట్ల కాంట్రాక్ట్‌లో సగం మేఘా ఇంజినీరింగ్‌కు, మరో సగం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పజెప్పారు. మరి గతంలో ఆంధ్రా కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇస్తున్నారని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు చెంపలు వేసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మేఘాను ఈస్ట్ ఇండియా కంపెనీ అని తిట్టి.. నేడు అదే సంస్థకు కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టబెట్టడం దారుణం. నీ రంగు, నీ నైజం బయటపడింది. ఈ ఆశించి చేస్తున్నావు అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు.

**పాలమూరు ఎత్తిపోతల పర్యటనకు బయల్దేరుతాం..**

కేసీఆర్ అనుమతితో.. మేడిగడ్డను సందర్శించినట్టే.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులమంతా.. పాలమూరు ఎత్తిపోతల పర్యటనకు బయల్దేరుతాం. పాలమూరు ప్రజలకు వాస్తవాలను వివరిస్తాం. పాలమూరు బిడ్డలకు చేతులు జోడించి నమస్కరిస్తున్నా.. నీళ్లు వస్తాయనే ఆశతో రైతులు తమ భూములను ఇచ్చారు. ఇప్పుడు పనులు పూర్తైన కూడా నీళ్లు ఇవ్వడం లేదు. త్వరలోనే పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శిస్తాం. రెండు రోజుల పాటు పర్యటించి ప్రతి పంప్ హౌస్‌ను ప్రజలకు చూపిస్తాం. గత 9 నెలలుగా ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం తొక్కి పెడుతోంది.. నీళ్లు రాకుండా చేస్తుంది అని కేటీఆర్ మండిపడ్డారు.

# అది నెహ్రూ కుటుంబం డీఎన్‌ఏలోనే ఉంది



విదేశాల్లో రాహుల్ గాంధీ దుష్ప్రచారం చేస్తున్నారని సీరియస్ అయ్యారు. డల్లాస్‌లో భారత సంతతికి చెందిన జర్నలిస్టుపై రాహుల్ టీమ్ దాడి చేసిందని అన్నారు. పత్రికల గొంతు నొక్కడం మొదటి నుంచి నెహ్రూ కుటుంబం డీఎన్‌ఏలోనే ఉందని కీలక ఆరోపణలు చేశారు. రాజ్యాంగం పుస్తకం పట్టుకొని తిరిగినంత మాత్రాన కాంగ్రెస్‌ను జనం విశ్వసించబోరు అని అన్నారు.అంతకుముందు తెలుగు రాష్ట్రాలకు కిషన్ రెడ్డి శుభవార్త చెప్పారు. తెలుగు రాష్ట్రాలకు మరో రెండు కొత్త వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఇప్పటికే సికింద్రాబాద్ నుంచి 4 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఇప్పుడు మరో రైలు అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ రైలు సికింద్రాబాద్-నాగ్‌పూర్ మధ్య నడుస్తుందని.. నాగ్‌పూర్ నుంచి ఉదయం 5 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 1 గంటకు బయలుదేరి రాత్రి 8.20 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటుందని చెప్పారు.

# మండలంలోని ప్రతి గ్రామం నెత్తురుతో తడిచిందే

- ప్రతి కుటుంబానికి పోరాటంతో ప్రత్యక్ష సంబంధం ఉంది
- బోనకల్ మండలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలో
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- ఇప్పటికి ఆ పోరాట పటిమను కొనసాగిస్తున్నా ప్రజలు
- సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్
- ఏడుగురు అమరవీరులను ఒకే చితిపై దహనం చేశారు
- సిపిఎం రాష్ట్ర సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు.







రాథోడ్ **(నేటి శుభోదయ):** బోనకల్ ,సెప్టెంబర్ 15 :- తెలంగాణా రాష్ట్రంలో నే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కూడా బోనకల్ మండలానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.గోవిందాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ వారోత్సవాలో సభా సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జరిగింది.సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అక్షరం ముక్క రాని వాళ్ళను , నాగలి పట్టి దున్నటం తప్ప మరొకటి తెలియని వాళ్ళ ను, బాంఛాన్ నీ కాళ్ళు మొక్కుతా దొరా అని అనే అమాయకులను, గోచి వేసుకొని పాలేగాళ్లను, అనునిత్యం దోపిడీకి గురవుతున్న మహిళలను ఏకం చేసి ఒడిశాలను, బల్లెలను , కారపు ముంతల ఆయుధాలుగా చేసి రజాకార్ల కు , జమీందార్లకు , జాగిరిదార్లకు, నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా కమ్యునిస్టు పార్టీ ,ఆంధ్రమహాసభ చేసిన మహత్తర పోరాటంమే తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటమన్నారు. ఆ పోరాటంలో నాటి వరంగల్ జిల్లాకు ఎనలేని పేరుందనీ , అదే సమయంలో మధిర తాలుకా పోరాటాల్లో జిల్లాలోనే ముందంజలో ఉందన్నారు. మధిర తాలూకాకు చెందిన నల్లమల గిరి ప్రసాద్ దళ కమాండర్ గా పనిచేసి ప్రజల మన్నాలు పొందారున్నారు. ఎమ్మెల్యేగా ఎంపీగా పనిచేసే భారత కమ్యూనిస్టు పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయనకు తుపాకి తోట వలన శరీరంలో మచ్చ తప్ప జీవితంలో ఎటువంటి మార్పులేని నాయకుడు అన్నారు. నాటి మధిర తాలుకాలో అంతరభాగంగా ఉన్నా ప్రస్తుత బోనకల్ మండలానికి తెలంగాణా సాయుధ పోరాట ఉద్యమానికి విడదియ్యారని భంధం ఉందన్నారు . మండలంలోని ప్రతి గ్రామం తెలంగాణా సాయుధ పోరాట వీరుల రక్తంతో తడిచిందే. మండలంలోని



ప్రతి కుటుంబానికి పోరాట చరిత్ర తో ప్రత్యక్ష, పరోక్షంగా సంభందం ఉంటుందన్నారు. ఈ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన పోరాట వీరుల జ్ఞాపక స్థూపాలు ఎర్ర రంగులో మనకు దర్శనం ఇస్తాయన్నారు.

### ఇప్పటికి ఆ పోరాట పటిమను కొనసాగిస్తున్నా ప్రజలు:

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ బోనకల్ బోనకల్ మండలం చిరునోముల కు చెందిన సాయుధ పోరాట యోధుడు రావేళ్ళ జానకిరామయ్య వరంగల్ జిల్లా ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు గా , కమ్యునిస్టు పార్టీ కార్యదర్శి గా వ్యహరించాదరాన్నారు . ఇతని నాయకత్వం లో గోవిదాపురం, చిరునోముల, చొప్పకట్ల పాలెం, లక్ష్మీ పురం , టూటికుంట్ల, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, సీతానగరం, రామన్నపేట , ఆళ్లపాడు , బోనకల్ బ్రహ్మణపల్లి, పొద్దుటూరు గ్రామాల్లోని యువత ఉద్యమ కారులగా తీర్చదిద్దబడ్డారని ఆయన గుర్తు చేశారు. గోవిందపురం గ్రామానికి చెందిన చుండూరు నరసింహయ్య దళ కమాండర్ గా పనిచేసి అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. పగలనక ,రేయన కట్టు బానిసలుగా పని చేయించుకొని కనీసం పెట్టేడు అన్నం పెట్టడానికి కూడా నానా చిత్రహింసలకు గురిచేస్తున్న భూస్వాములు, జమీదరుల ఆగడాలను వ్యతిరేకంగా యువతలో చైతన్యాన్ని నింపి పోరాటం వైపు మళ్లించడంలో రావేళ్ళ జానకి రామయ్య కీలక పాత్ర పోషించాదన్నారు. ఇప్పటికీ బోనకల్లు మండలంలోని గ్రామాలు ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తున్నాయన్నారు.

### ఏడుగురిని ఒకే చితిపై దహన ఖాండ:
### సిపిఎం రాష్ట్ర సమితి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

రైతాంగ సాయుధ పోరాట యోధుల ఆచూకీ తెలపాలని గ్రామాల్లోని అమాయక ప్రజలను, ఇష్టం వచ్చినట్లు కొట్టుకుంటూ , ఆడవారిని అవమాన పరుస్తూ , దళాలతో సంభంధం ఉంది ఆచూకీ చెప్పని వారికి గుండు కొట్టించి



గాడిదా మీద ఊరేగించిన సందర్భాలు కోకొల్లలు, 1948 ఫిబ్రవరిలో మధిర తాలుకాలో నిజాం సైన్యం, రాజకార్ మూకలతొ పాటు యూనియన్ సేనలు ఉమ్మడిగా రైతాంగ పోరాట వీరులను గాలిస్తూ గోవిందాపురం గ్రామ సరిహద్దులు అయిన ప్రొద్దుటూరు, రేపల్లె వాడా, ఆళ్లపాడు, పెద్దబీరవల్లి ,గార్లపాడు, లక్ష్మీ పురం , వల్లపురం గ్రామాల్లో జల్లెడ పడుతూ అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ,నానా అరాచకాలు చేస్తూ వచ్చాయన్నారు . కానీ ప్రజల్లో ఏ ఒక్కరు కూడా దళాల జాడ చెప్పకపోవడంతో విసుగు చెంది , యూనియన్ సేదలు మీ దళనాయకులు మాకు దొరికారని వారిని చంపి వేసామని చెప్పి ఏడుగురు వ్యక్తులను వివిధ ప్రాంతాలలో చంపి గోవిందపురం తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు.1948 ఫిబ్రవరి 10 వ తేదీన ఆళ్లపాడు కు చెందిన యాలమంద చంద్రయ్య, మందా అచ్చయ్య, వల్లపురం కు చెందిన మద్ది రాములు, గొర్రెముచ్చు అజరయ్య, గోవిందాపురం కు చెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి , తమ్మరపు వెంకట కోటయ్య, రేపల్లెవాడకు చెందిన తమ్మినేని బుచ్చయ్య, సామినేని గోపయ్య, మదుపల్లి వారస్వామి లను అచ్చగావించారన్నారు. అదే సమయంలో గోవిందాపురం పరిసిర ప్రాంతాల్లోకి తీసుకురాగా తమ్మరపు వెంకట కోటయ్య, సైన్యం కళ్ళు కప్పి తప్పించుకోగా ,కొత్తపల్లి కృష్ణమూర్తి చిన్నవాడని వదిలెయ్యటతో బయటబడి గ్రామపజలకు సమాచారాన్ని అందించటం తో నాలుగు గ్రామాల ప్రజలు సుమారు 500 మంది చూస్తుండగా మిగిలిన ఏడుగురు వీరులను మంగలి గుట్టపై ఒకే చితిపై ఆ ఏడుగురు వీరులను కాల్చడం జరిగిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటం ఎక్కువగా ఉన్న గోవిందాపురం , పరిసిర గ్రామాల మనోధైర్యం దెబ్బతిందని బావించి ఇంతటి ఘాతుకానికి వారు వడిగట్టారన్నారు . ఈ ఘటన చూసిన ప్రజలు బయపడక పోగా వారి పోరాటాన్ని మరి ఉధృతం చేసి పోలీసులపై తిరుగబడటంతో పోలీసులు పారిపోయారని ఆయన తెలియజేశారు.

### ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్ర బాబు, అజ్మీర రామ్మూర్తి , ఏపూరి లతా దేవి జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహ రావు , పోటు కళావతి , తాటి వెంకటేశ్వరరావు , సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు,రావి శివరామకృష్ణ, పగడాల మల్లేష్ , జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ , తూము రోషన్ కుమార్, తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, పగిడిపల్లి ఏసు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాన్నబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోదు శ్రవణ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ , ప్రజానాట్యమండలి నాయకులు దాసరి రాము సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఏడు నూతల లక్ష్మణరావు ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య , కళ్యాణపు శ్రీనివాసరావు, పొన్నం రాంబాబు, సీనియర్ నాయకులు ఉమ్మినేని కోటయ్య , కళ్యాణపు బుచ్చయ్య , ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల నిఖిల్ , శివ, వంశి , ప్రతాప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు దంపతులను శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నేతలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ కేంద్రంలోని మంథని మున్సిపాలిటీ రావుల చెరువు కట్ట వీధిలో శతవసంత ఉత్సవాల పూజా కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వారి సతీమణి తెలంగాణ రాష్ట్ర దేవాదయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యన్ వారి దంపతులచే హెూమం అభిషేకం విశిష్ట పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మహాలక్ష్మి దేవాలయంలోని అమ్మవారిని దర్శించుకుని పట్టణంలోని పలువినాయక మండపాలలో గణనాథని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం దుద్దిల శ్రీధర్ బాబు దంపతులను శాలువాతో సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ఎక్స్ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం.తోట చంద్రయ్య, సీనియర్ నాయకులు వనంరామచంద్రావుమండల కాంగ్రెస్ నాయకులు వేగోలపు శ్రీనివాస్,గొడిసెల సంతోష్, ఎరుకల ప్రవీణ్ సాదుల శ్రీకాంత్,కండె పోషం, గొర్రె నరేష్ కొప్పుల గణపతి తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ జై గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం






పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** రాంనగర్ వాటర్ ట్యాంక్ వద్ద జై గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక మందిరంలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు పూలు, పండ్లు, నైవేద్యాలు, సమర్పించి ఆ విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలనివిఘ్నములు తొలగిపోవాలని అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ, అన్నప్రసాదాలు, స్వీకరించారు.

---

## స్మార్ట్ కిడ్జ్ ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతీ పూజ

### సరస్వతి దేవి ఆశీస్సులు కోసం చిన్నారుల ప్రత్యేక పూజలు.



ఖమ్మం**(నేటి శుభోదయ):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం బ్యాంక్ కాలనీలోని శ్రీ సిద్ధి



వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో చిన్నారులకు సరస్వతీ పూజ సాంప్రదాయసిద్ధంగా నిర్వహించారు. గణేష్ మండపంలో అర్చకులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించి సరస్వతీమాతకు, గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 150 మంది చిన్నారులకు అక్షరా భ్యాసం చేసి వేదమంత్రాలతో సాంప్రదాయకరంగా పూజలతో చిన్నారులకు దీవెనలు అందించారు.ఈ అక్షరాభ్యాస క్రతువుకు కావలసిన పూజా సామాగ్రిని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ , మహిళా భక్తులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తున్నాయని ప్రజల్లో ఐక్యతను సహకార గుణాన్ని , సమిష్టి భావనను వెల్లివిరిసేలా ప్రతిబింబిస్తున్నాయన్నారు. పూజ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మోతరపు సుధాకర్,భాస్కర రావు,సతీష్,మధు ,నవీన్ ,ప్రసాద్, విజయకుమారి,తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై వేల సభ్యత్వాలు లక్షంగా అత్తాపూర్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాజేంద్రనగర్ **(నేటి శుభోదయ):** ఆదివారం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్ అధ్యక్షతన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్తాపూర్ డివిజన్ సభ్యత్వం ఇంచార్జ్ నంద కిషోర్ ప్రారంభించారు, కనీసం ముప్పైవేల మంది సభ్యులను చేయడమే మా లక్ష్యం’ అని అన్నారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం హైదర్ గూడ వై జంక్షన్ వద్ద నుంచి ప్రారంభించారు. ప్రతీ కార్యకర్త కనీసం వంద మందితో సభ్యత్వం చేయించాలని ప్రతీ ఇంటినుండి ఒక బీజేపీ కార్యకార్తను తయారు చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, జిల్లా సభ్యత్వ కో కన్వీనర్ మోంద్ర కొమురయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి సుల్గె వెంకటేష్, కాడెం సుధాకర్ కకుళారం కృష్ణ, సాయి యాదవ్, సుధాకర్, శ్రీధర్,శ్రీకాంత్ చారి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

---

## టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయండి

### రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ సెప్టెంబర్ 15 (నేటి శుభోదయ): అనునిత్యం పాత్రికేయుల సమస్యలపై నిర్విరామంగా కృషి చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) సంఘాన్ని పాత్రికేయులంతా సమిష్టిగా కృషి చేసి బలోపేతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ సమావేశం జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న టిడబ్ల్యూజేఎఫ్ పాత్రికేయుల సంఘం నేతృత్వంలో అక్టోబర్ 26, 27 తేదీలలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులు అందరూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగపరచుకొని వృత్తి శిక్షణ నైపుణ్యాన్ని పొందాలని ఆయన కోరారు. ఈనెల 28, 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ లోని మధుర( బృందావనం)లో ఐఎఫ్ డబ్ల్యూజే నేతృత్వంలో జరిగే జాతీయ మహాసభలకు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిలర్ నెంబర్ చిర్రా శ్రీనివాస్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరినాగవర్మ, ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెలమ రాజేందర్, జిల్లా నాయకులు రాధాకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాకు”బస్”లునడపండి

### కూనవరంవచ్చే ప్రతీ బస్ రేఖపల్లి వరకు రావాలి

### ఏజెన్సీమండల గిరిజనప్రజల విజ్ఞప్తి

వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ)సెప్టెంబర్15:-అధికారులకు విజ్ఞప్తి



చేసినా,ప్రజాప్రతినిధులకు, మొరపెట్టుకున్నా, హామీలు ఇచ్చినా కనీసం ఆర్టీసీ అధికారులు,స్పందించక పోవడం విడ్డురంగా ఉందని మండల వాసులు వాపోతున్నారు.చక్కటి ఆదాయ వనరులు ఉన్నా గోకవరం,రాజమహేంద్రవరం, విశాఖపట్నం,డిపో మేనేజర్లు, వినియోగించుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని,ఆరోపణలు ఉన్నాయి. డ్రైవర్, కండక్టర్ సేఫ్టీ కోసం డిపో మేనేజర్లుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వి.ఆర్.పురం,మండల కేంద్రానికి సుమారుగా 60 గ్రామాలు పైనే ఉన్నాయి.నిత్యం పాడేరు,కాకినాడ, రాజమహేంద్రవరం, పెద్దాపురం, శంఖవరం,అన్నవరం,తదితర పట్టణాల్లో విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారు. ఉద్యోగులు,రాకపోకలు చేస్తున్నారు.ఉద్యోగులు మొత్తం ఆంధ్ర ప్రాంతం వారే అధికంగా



ఉన్నారని,ముందుగా ఆర్టీసీ అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.విలీన మండలాల రైతులు నిత్యం రాకపోకలు,వ్యాపార లావాదేవీలు చేస్తూనే ఉంటారు.వి.ఆర్.పురం సోమవారం సంతలో ఎక్కువ వ్యాపారులు ఆంద్రాప్రాంతం వారు ఉండటం విశేషం.ఇప్పటికైనా మండల ప్రజల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని బస్ లు ఏర్పాటు సహాకరిస్తారని ఆశిస్తున్నాం.( అన్నీసర్వీసు రేఖపల్లి (వయా)తిప్పండి మొదట కొంత ఆదాయం లేకున్నా!తర్వాత అలవాటైతే, అద్భుతంగా ఉంటుంది)

## ట్రాఫిక్ సిబ్బందికి వాహనం అందించిన ఎంఎల్ఏ బొలిశెట్టి




పి వి ఏ వరప్రసాద్ (నేటి శుభోదయ): తాడేపల్లిగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సొంత నిధులు రూ.5.50 లక్షలతో ప్రత్యేక వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆదివారం సీఐ సుబ్రహ్మణ్యంకు వాహనం తాళాలను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం నిధుల లేమితో ఉన్న నేపథ్యంలో కొన్నికొన్ని పనులకు నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు.

## 8వ కాలనీలో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మనాలి ఠాకూర్





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(నేటి శుభోదయ): రామగుండం నియోజకవర్గం 8వ కాలనీ లోని పలు గణపతి మండపలో గణపతి పూజలో పాల్గొని రామగుండం నియోజకవర్గం వర్గ ప్రజలు ఎల్లకాలం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్. మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమం లోపాల్గొన్నారు.వారి వెంట మారెల్లి రాజిరెడ్డి. గుండేటి రాజేష్, మార్క రాజు, తిరుపతి, అప్సర్,సర్వోత్తము రెడ్డి,విజయ్, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహ దిన సభను విజయవంతం చేయండి

**ఈ నరేష్.డివిజన్ కార్యదర్శి సిపిఐ. ఎం ఎల్ న్యూడెమోక్రసీ.**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ): గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో సిపిఐ. ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్రోహ దినం సదస్సు ను సెప్టెంబర్ 17న నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులో అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ.ఎం ఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి ఈ.నరేష్ కోరారు. ఈ సదస్సులో సిపిఐ.ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె రాజన్న, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ క్రిష్ణ ,ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకన్న, పార్టీ జిల్లా నాయకులు బి అశోక్ ,చిలుక శంకర్ లు పాల్గొంటారని ఆ ప్రకటనలో తెలియజేశారు.

## మాదాపూర్ మై హోమ్ భుజలో అత్యంత ఖరీదైన లడ్డు



హైదరాబాద్(నేటి శుభోదయ): మై హోమ్ భుజాలో హోరా హోరిగా సాగిన లడ్డు వేలం పాట... 29 లక్షలకు పలికిన గణనాథుని లడ్డు... ఈ వేలం పాటలు ఖమ్మం కు చెందిన కొండపల్లి గణేష్ 29 లక్షలకు సొంతం చేసుకున్న గణనాథుని లడ్డు... హైదరాబాద్ మహానగరంలోని అత్యంత ఖరీదైన ధర పలికిన మై హోమ్ బుజ లోనీ గణనాథుని లడ్డు...

## పలు మండపాలలో అన్న ప్రసాద వితరణ - తిలక్



ఖమ్మం ,(నేటి శుభోదయ): నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. త్రీ టౌన్ ఏరియాలోని పిల్లి చిన్న కృష్ణ తోట, రజక వీధి,విశ్వటవర్స్ సెంటర్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు,3 టౌన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ పూజలలో పాల్గొన్నారు .మహోత్సవాల్లో భాగంగా నిర్వాహకులు అన్నదాన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని తిలక్ అన్నదానాలను లాంఛనంగా ప్రారంభించారు.



కార్యక్రమాల్లో స్థానిక ప్రముఖులు రామదుగు రామకృష్ణ భాస్కర రావు పి దుర్గాప్రసాద్ ఉదయ్ కుమార్ మధు సాయి సతీష్ తిరుమలరావు మురళీకృష్ణ కుమ్మరి కుంట్ల వంశీ గరిడేపల్లి రాజేష్ పిల్లుట్ల కృష్ణ వనం కోటేశ్వరరావు ఉపేందర్ రమణ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమన్నారు. గణేష్ నిమజ్జోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని భక్తకోటి క్రమశిక్షణతో మెలిగి విజయవంతం చేయాలని తిలక్ కోరారు. గణనాథుని శోభాయాత్రలలో భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముత్తారం మండలంలో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



ముత్తారం మండల ప్రతినిది(నేటి శుభోదయ): ముత్తారం మండలం లో ఆదివారం ఘనంగా వినాయక నిమర్జనం వేడుకలు జరిగాయి. భక్తి శ్రద్దలతో గణనాథుని నవరాత్రి వేడుకలు మండపాలలో ఘనంగా నిర్వహించారు. ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, విఘ్నములు తొలగిపోవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఉండాలని మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజించారు. జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ ఆ విఘ్నేశ్వరున్ని ప్రతి వాడ వీధి ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించి మానేరు వద్ద నిమజ్జనంచేశారు.



# బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా

## చిట్యాల శ్వేత

ఖమ్మం , (నేటి శుభోదయ): మహిళల సమస్యలపై కమిషన్ లో చర్చించినానంతరం బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని , అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలంగాణ రైతాంగ సాహిదా పోరాట ఎదురాలు , వీరనారి చిట్యాల ఐలమ్మ మనవరాలు , చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన



చిట్యాల శ్వేత తెలిపారు. ఆదివారం స్థానిక హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో చిట్యాల శ్వేత ను వీరనారీమణుల ఆశయ సాధన సమితి




జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తొలుత దివంగత మహనీయుల చిత్రపటాలకు , ఇటీవల మృతి చెందిన యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్వని, తండ్రి మోతీలాల్ మృతి పట్ల నివాళు లర్పించారు. అనంతరం ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ రెహానా బేగం , యుగం ఫౌండేషన్ చైర్మన్ , పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వారసురాలిగా శ్వేత మహిళల సమస్యల పట్ల సానుకూల వైఖరితో వారి సమస్యల సాధనకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ సభ్యురాలు గా శ్వేతను నిర్మించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల శ్వేత మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వారసురాలిగా మాత్రమే కాకుండా ఒక మహిళగా తనపై బాధ్యత ఉందన్నారు. మహిళల సమస్యల అంశంలో రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానన్నారు. కాగా ఐదుగురు వరద బాధితులకు ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అతిథులు 25 కేజీల బియ్యం బస్తాలను అంద చేశారు. సమితి ఉపాధ్యక్షురాలు , ఆఫీస్ ఇన్చార్జి త్రివేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా, ఈ కార్యక్రమంలో... వీరనారీమణుల ఆశా సాధన సమితి షేక్ నజీమా, జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్రబాయి, గౌరవ సలహాదారులు పుల్లూరు నాగయ్య, అధికార ప్రతినిధి బానోతు ఝాన్సీ, ప్రధాన కార్యదర్శి ఝాన్సి, సభ అధ్యక్షురాలు త్రివేణి, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా కార్యదర్శి స్పందన, ఉపాధ్యక్షురాలు కల్పన, జిల్లా సహాయ కార్యదర్శి జాన్ భీ, జిల్లా నాయకురాలు రేణుక, శ్రీలత, భవాని, లలిత, ఉష, కళాకారుల బృందం కొమ్ము రమ, ఫక్రుద్దీన్, వీరన్న నాయక్ , పొదిల.సతిష్, రవీందర్ నాయక్, సత్యనారాయణ,అంజమ్మ, నాగమణి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# కాల్వ పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

**24 గంటల పాటు పనులు జరగాలి**

**తెలంగాణ రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి**

ఖమ్మం(నేటి శుభోదయ): కూసుమంచి : పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల తీరును పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, మొదలగు పనుల వాటిపై అధికారులతో మాట్లాడి, ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టిన పనులలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి సూచించారు. గండి పూడిక పనులు 24



గంటల పాటు జరగాలని, అవసరమైన మేర అదనపు యంత్రాలు, షిఫ్టులవారీగా కార్మికులు పనిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి పర్యటన సందర్భంగా ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల చట్టబద్ధహక్కులు అమలు చేయాలి

**ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిది(నేటి శుభోదయ): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలుచేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 19వ తేదీన ఆర్జీ 3 జిఎం ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేశారు. ఆదివారం ఆర్జీ3లో ఎస్ఎంఎస్ ప్లాంట్, ఓసి 1, సిహెచ్ పి, ఓసి 1, సైడ్ ఆఫీస్, ఓసి 1, హౌస్కీపింగ్ ఆర్ జి త్రీ, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల వద్ద సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు మీటింగ్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ పరిశ్రమ అయి ఉండి ఇందులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చట్టపరంగా అమలు చేయవలసిన హక్కులు లీవులు, పండుగ మస్టర్లు, ఓటి చేస్తే డబల్ మాస్టర్, వైద్య సౌకర్యం ఉచితంగా కుటుంబంతో సహా అందరికీ ఇవ్వవలసి ఉందన్నారు . సర్వీస్ పే ఆక్సిడెంట్ జరిగితే నష్టపరిహారం ఏడవ తారీఖున వేతనాలు చెల్లించడం లాంటి పరిస్థితి అమలు కావట్లేదని ముందస్తుగా వేతనపు చిట్టీలు కూడా ఇవ్వని పరిస్థితి యూనిఫామ్ రక్షణ పరికరాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని అదేవిధంగా ఒకే లక్ష్యం ఒకే గమ్యం ఒకే కుటుంబం అని చెప్పుతున్న యాజమాన్యం కంపెనీలో వివిధ పనులకు వివిధ వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉదాహరణకు నర్సరీ కార్మికులకు కనీస



వేతనాలు బోనస్ పిఎఫ్ లాంటి హక్కు లేదు సులబ్ కార్మికులకు కూడా పిఎఫ్ వైద్యం బోనస్ లాంటి చట్టాలు అమలు చేయకుండా ప్రైవేటు సంస్థ కంటే ఎక్కువగా ఈ సంస్థ కార్మికులను ఆర్థికంగా మోసం చేస్తుంది కానీ మరోపక్క ఒక నల్ల చట్టాన్ని పెనాల్టీ అనే పేరిట ఒక కార్మికుడు ఒకరోజు పనికి రాకపోతే సుమారు ఆ కార్మికుడు పనిచేసిన వేతనముండి 500 రూపాయలు పెనాల్టీ పేరు మీద రికవరీ చేయడం దుర్మార్గమైన చర్య ఇట్టి విషయాలపై పలు దఫాలుగా ఉద్యమాలు చేసినప్పటికీ అమలు కావడం లేదు అన్నారు. అన్ని సమస్యల పైన మరో మారు ఉద్యమించాలని భావించి ఈనెల 19వ తేదీన ఆర్జీ 3 జిఎం ఆఫీస్ ముందు తలపెట్టిన ధర్నాకు కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమాల్లో సత్తి, మొండి కొమురయ్య, సదానందం, శ్రీనివాస్, రాజయ్య, సంపత్, చంద్రయ్య, రమేష్, కుమారస్వామి, తిరుపతి, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెప్రపంచం ఆటల పోటీలలో విజేతలు వీరే!



తాళ్లూరి మోహిత్

రాథోడ్ (నేటి శుభోదయ): ఖమ్మం, సెప్టెంబర్ 15 :- పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయకచవితి సందర్భంగా ఖమ్మం నగర పరిధిలోని లోటస్ హిల్స్ లో నిర్వహించిన గేమ్స్ లో విజేతల వివరాలను సంస్థ అధ్యక్షులు పల్లా కొండలరావు ప్రకటించారు. ఆదివారం మనమే సాక్ష్యం ప్రతినిధితో మాట్లాడుతూ సెప్టెంబర్ 9 నుండి 14వ తేదీ వరకు ఆరు రోజులపాటు అత్యంత ఉత్సాహంగా ఆటల పోటీలు జరిగాయన్నారు. విజేతల వివరాలిలా ఉన్నాయి. చెంచా గోళీ పోటీలో చెల్ది యశస్విని, బండారుపల్లి హరికిరణ్ లు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. మ్యూజికల్ చైర్ పోటీ బోయ్స్ విభాగంలో ఎన్ పరాక్రమ్, బండారుపల్లి హరికిరణ్ లు, గర్ల్స్ విభాగంలో బి.చైత్రిక, చెల్ది యశస్విని లు, మహిళల విభాగంలో ఉప్పెల రాజేశ్వరి, బి.ఎస్.భువనశ్రీలు ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. రివర్స్ టాకింగ్ గేమ్ లో ముగ్గురు విజేతలను ప్రకటించగా తుళ్ళూరి మోహిత్ ప్రథమ బహుమతి గెలుచుకోగా, యనుమల ఉపగ్నసాయి, బొలగాని ఇతిహాస లు రెండు, మూడు స్థానాలు పొందారు. వ్యవసాయం పండుగలా మారాలంటే ఎవరు ఏం చేయాలి అనే అంశంపై జరిగిన డిబేట్ పోటీ లో బొలగాని ఇతిహాస, చింతల కస్తూరి లు ప్రథమ, ద్వితీయ విజేతలుగా నిలిచారు. ఏది అభివృద్ధి అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో చింతల కస్తూరి, కిలారి సాయి లు ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. చివరి రోజు జరిగిన క్విజ్ పోటీలో చింతల కస్తూరి, షేక్ జహీర్ టీమ్ ప్రథమ బహుమతి గెలుచుకోగా తుళ్లూరి మోహిత్, దారెల్లి మౌనిక టీమ్ రెండో బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు,లోటస్ హిల్స్ కమిటీ అధ్యక్షులు తన్నీరు రాధాకృష్ణ, కార్యదర్శి అయినాల శ్రీనివాసరావు, కల్చరల్ కమిటీ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాసరావు, కార్యదర్శి పాసంగుల రామారావు, పెంటేల కొండలరావు, రావెళ్ల లక్ష్మయ్య, కనగాల రాజేంద్ర ప్రసాద్,గుత్తా శివశంకర ప్రసాద్, ఆళ్ల వెంకయ్య, బండారుపల్లి మురళీ, రావెళ్ల శివ నాగమణి, తన్నీరు అరుణ తదితరులు పాల్గొన్నారు. సోమవారం వినాయక నిమజ్జనం అనంతరం జరిగే సభలో బహుమతులు అందజేస్తారు. విజేతలకు బహుమతులకు ఆర్థిక సహాయాన్ని తన్నీరు రాధాకృష్ణ, రావెళ్ల శివ నాగమణి, పెంటేల కొండలరావు, అయినాల పద్మావతీ శ్రీనివాసరావు, పల్లా కొండలరావు లు అందించగా గేమ్స్ లో పాల్గొన్న పిల్లలు అందరికీ బొలగాని సతీష్ (ఎస్.ఐ), తుళ్లూరి ఫరీద్ లు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. గేమ్స్ లో పాల్గొని జయప్రదం చేసినవారికి, అన్ని విధాలుగా సహకరించిన వారికి పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు ధన్యవాదాలు తెలిపారు.



చింతల కస్తూరి

నేటి శుభోదయ

సోమవారం - 16 - సెప్టెంబర్- 2024

# కిరాణం షాప్ ప్రారంభించిన "నల్ల"



పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): నియోజకవర్గంలోని పెద్దపల్లి (మం) కుర్మపల్లి



గ్రామానికి చెందిన గుర్రాల లక్ష్మణ్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణం - జనరల్ స్టోర్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి వారితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ మామిడిపెల్లి బాపయ్య, మాజీ ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పిప్పాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, నల్ల ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులతో

## కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు



ఖమ్మం(**నేటి శుభోదయ**): హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం సమీపాన అభిమానులు ఏర్పాటు చేసిన గణేశుడి నిమజ్జనోత్సవానికి ముందు ఆదివారం గోత్ర నామంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఎంపీ రవిచంద్రతో కలిసి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, వారి సన్నిహితులు ముద్దు వినోద్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు, శ్రీనివాస్ రెడ్డి



తదితర ప్రముఖులు కొబ్బరికాయలు కొట్టి పూజలో పాల్గొన్నారుఈ సందర్భంగా తన అభిమానులు అందజేసిన గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని ఎంపీ రవిచంద్ర భక్తిప్రపత్తులతో స్వీకరించారు ఈ సందర్భంగా పూజారి ప్రముఖులను శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి గణేశుడి తీర్థ ప్రసాదాలు అందజేశారు నిమజ్జన శోభాయాత్ర ఎంపీ వద్దిరాజు నివాస ప్రాంతం నుంచి వీఆర్సీ యూత్ మెంబర్స్ కృష్ణ, నవీన్, సాత్విక్, శ్రీను, రాజు,అనిల్, శేఖర్,ప్రసాద్, సల్మాన్ తదితరుల ఆటాపాటలు, కేరింతలు,చప్పట్లు"జై గణేశ జైజై గణేశ","జై బోలో గణేష్ మహారాజ్ కీ జై"అనే నినాదాలు,భక్తుల హర్షధ్వానాల మధ్య హుస్సేన్ సాగర్ వరకు కొనసాగింది

## ఆర్జీ 3 సివిల్ ఇంజనీర్ ఎన్ రామకృష్ణ ని ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్ సభ్యులు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (సిహెచ్. స్వామి)(**నేటి శుభోదయ**): ఇంజనీర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీర్ ఆర్జీ 3 డి.వై.ఎస్.ఈ నందమూరి రామకృష్ణ ని ఘనంగాసన్మానించారు. లైన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే ఇప్పుడు మేకిన్ ఇండియాగా అభివృద్ధి చెందుతుంది అంటే అందులో ఇంజనీర్ల పాత్ర చాలా కీలకమని సంక్షేమ సాంఘిక రవాణా ప్రాజెక్టులు ప్రతి దానిలో ఇంజనీర్ పాత్ర ఉంటుందని అన్నారు. దేశానికి సేవ చేయడంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, లైన్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి, కాటం సత్యం, క్లబ్బు కోశాధికారి కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్, గుండం రవి, సాగర్, మధు, సంజీవ్,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రేపు తేది.16.09.2024 న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): అనకాపల్లి, జిల్లా ప్రతి సోమవారం అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 16వ తేదీన మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సెప్టెంబర్, 23 వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని, ప్రజలు గమనించాలని కోరారు.

### నిమజ్జనం జరుగుతున్న ప్రాంతాల ను సందర్శిస్తూ

## ప్రజలకు ఏటు వంటి అసౌకర్యం కలుగకుండా

### నిమజ్జనాలు ప్రశాంతముగా జరిగేలా స్వయంగా పర్యవేక్షిస్తున్న నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.

విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): తొమ్మిదవ రోజు నిమజ్జనాలు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించేందుకు ఫిషింగ్ హార్బర్ ,జాలరిపేట ,కోస్టల్ బ్యాటరీ ఎదురుగా, జోడుగుల పాలెం, సాగర్ నగర్, ఋషి కొండ, ఐటీ సెజ్, భీమిలి, పినగాడి చెరువు, సరిపల్లి శివాలయం చెరువు, రాంపురం చెరువు, యారాడ, అప్పికొండ ప్రాంతాలను స్వయంగా వెళ్ళి పరిశీలిస్తున్న సిపి నగరంలో గల అన్ని నిమజ్జన ప్రాంతాలను సందర్శిస్తున్న నగర పోలీసు కమిషనర్ ప్రతీ ప్రాంతంలో సరిపడు గజఈత గాళ్ళు ఉన్నదీ పరిశీలించి, వారికి తగు సమయానికి ఆహారం అందేటట్లు , ప్రజలెవరూ సముద్రంలోనికి నేరుగా వెళ్ళకుండా ఉండేట్లు, భారీ విగ్రహాల నిమజ్జనం కొరకు క్రేన్లు , భక్తుల కొరకు తీరం నందు లైటింగ్ ఏర్పాట్లు సక్రమముగా ఉండేట్లు, నిమజ్జన ప్రాంతాలకు వెళ్ళే రహదారులు ట్రాఫిక్ లేకుండా ఉండేలా, మద్యం మత్తులో ఎవరూ ఆయా ప్రాంతాలలో తిరుగకుండా, తొమ్మిదవ రోజు గణేష్ నిమజ్జనాలు ప్రశాంతముగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని, ఆయా సంబంధిత అధికారులకు సిపి వారి ఆదేశాలు జారీచేయడం జరుగుతుంది.

## చీడికాడ మండల కేంద్రంలో వినాయక నవరాత్రులు



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): దేవరపల్లి వరసిద్ధి వినాయక నవరాత్రీ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని అనంతరం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమం లో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ



వరసిద్ధి వినాయక కమిటీ కుర్రోళ్ళు టీ షర్ట్ లును ప్రసాద్ చేతులు మీదుగా కమిటీ కుర్రోళ్ళు కి అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతల చిన్నాయిడు, గండి ముసిలి నాయుడు, మాజీ సర్పంచ్ ఎర్ర అప్పారావు, సర్పంచ్ గాలి బాలు, పైలా యువసేన అధ్యక్షులు కామిరెడ్డి ఎరుకునాయుడు,నడుపూరి నాగరాజు,కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాల్స్ దెబ్బకు సూపర్ మార్కెట్లు డీలా

## యజమానులు ఆందోళన



విశాఖపట్నం జిల్లా ఎంవిపీ కాలనీ (**నేటి శుభోదయ**): సామాజిక శ్రేయస్సు కోరుకునే అన్ని వర్గాల ప్రజలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వములు స్పందించి వ్యసాయం,వ్యాపారం,చిన్న పరిశ్రమలు అన్నీ నిలదొక్కు కోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూపర్ మార్కెట్ యజమానులు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఎంవిపీ కాలనీలో గల శివాజీ పార్కులో ఆదివారం సమావేశమయ్యారు ఈ కార్య క్రమంలో వారు మాట్లాడుతూ వేళ్ళ మీద లెక్కించే కొంతమంది కార్పొరేట్స్ ను ఇంకా ఎదగడానికి పై వృత్తులు నిర్వహించుకొని గౌరవ జీవనం సాగిస్తున్న కోట్లాది మంది భారతీయ కుటుంబాల పొట్టలు కొట్టి వారికి అనుమతులు ఇచ్చి యజమానులుగా బ్రతుకుచున్న వృత్తులు,వ్యాపారాలు కార్పోరేట్స్ చేతి లోకి నెట్టి వేయబడి వారి వద్దకు పనివారలుగా మార్చడం ప్రభుత్వాలు దృష్టికి మనమంతా ఒక త్రాటిపై నిలిచి తెలియ చేయాలని వారు కోరారు సమాజం సుఖ,శాంతులతో పరిడిల్లాలంటే చిన్న వృత్తులు,చిల్లర వ్యాపారాలు వ్యవసాయం నష్ట పోకుండా కాపాడ వలసిన బాధ్యత మనం అందరం ఓకే త్రాటి పైకి వచ్చి ప్రభుత్వాలుకు తెలియపరచి మన వృత్తులను కాపాడుకోవాలని కోరారు జనరల్ ట్రేడ్ వారికి మినిమం మార్జిన్ ఇచ్చి బహుళ జాతి,కార్పొరేట్ సూపర్ మార్కెట్ లకు చాలా ఎక్కువ మార్జిన్ ఇచ్చి ప్రోత్స హింసించడం వలన సూపర్ మార్కెట్ వ్యాపారాలు దెబ్బ తిన్నాయిని ఆందోళన వ్యక్తం చేశారు కార్పోరేట్ సూపర్ మార్కెట్స్ కు వెళితే 2లీటర్ డ్రింక్ బాటిల్ 1 కొంటే 1బాటిల్ ఫ్రీ మిగతా డ్రింక్స్ కూడా చాలా తక్కువ ధరలకు వారు అమ్మ గలగు తున్నారంటే కంపెనీలు వారికి ఆ రకంగా ప్రోత్స హిస్తున్నాయి డ్రింక్స్ అనే కాదు, అన్ని జనరల్ ఐటమ్స్ కూడా అన్నీ కంపెనీలు కూడా మన దగ్గరకు వచ్చేసరికి జనరల్ ట్రేడ్ అని పేరు పెట్టీ మనకు మినిమం మార్జిన్ నే ఇస్తున్నారు పూర్వం రోజుల్లో ఎంత పెద్ద పార్టీ,చిన్న పార్టీ అయినా ఒకే రేటు మెంటైన్ చేస్తూ ఎక్కువ సరుకు కొనేవారికి క్యాష్ డిస్కౌంట్ రూపంలో ప్రోత్సహించేవారు మాల్స్ కి వెళ్లి అన్నీ ఆఫర్స్ పొందుతున్న వినియోగదారులు సూపర్ మార్కెట్ నిర్వాహకులు దోపిడీ చుస్తున్నారని భావి స్తున్నారు కంపెనీలు ఈ నీతిని విస్మరించడం వలనే మనకు ఈ రోజు ఈ ధౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు ప్రభుత్వాలు చొరవ తీసుకుంటే కంపనీ సేల్స్ లో అందరికీ ఒకేలా ధర ఉండేలా చట్టం తేవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం,చిల్లర వ్యాపారం చేతివృత్తులు,చిన్న,మధ్య తరహా పరిశ్రమలలో వ్యాపారాలు తగ్గాయి ఖర్చులు పెరిగాయి వ్యాపారం, వ్యవసాయం చేసుకునే పెండ్లి ఈడు యువకులకు వధువులను ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఈ పరిస్థితి నుంచి మనం బయట పడేందుకు పెద్దలు మేథో మథనం చేసి జాతిని కాపాడ వలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నది ఈ ఆవేదనను అర్థం చేసు కొని కార్యాచరణ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాబా బజార్ రవి కుమార్,దాలి రాజు సూపర్ మార్కెట్ బలరామయ్య, పలు సూపర్ మార్కెట్ యజమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మీతో ఉందని ఎల్లప్పుడూ ధైర్యంగా ముందుకెళ్లండి

### మెకానిక్ ల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తాం - ఎంపీ శ్రీభరత్




విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): విశాఖపట్నం కాన్వెంట్ జంక్షన్ వద్ద వైజాగ్ స్కూటర్స్ మోటార్ సైకిల్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 43వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ ఎంపీ భరత్ మాట్లాడుతూ, మెకానిక్లు సమాజంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. "ప్రస్తుతం వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీని కారణంగా ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతుండటంతో, మెకానిక్లు తమ సేవలను మరింత మెరుగుపరచుకోవాలి. కొత్త ఆవిష్కరణలను అవలంబించి వాహన యజమానులకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలి" అని సూచించారు. ఈ సందర్భంగా మెకానిక్లు తమ ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ భరత్ ముందు వినిపించారు. సమస్యలను దృష్టిలో ఉంచుకొని, రాబోయే రోజుల్లో వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన హామీ ఇచ్చారు. "ప్రభుత్వం మీతో ఉందని ఎల్లప్పుడూ ధైర్యంగా ముందుకెళ్లండి. అవసరమైన చోట సహాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ఎంపీ భరత్ అన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో మెకానిక్స్ అసోసియేషన్ సభ్యులు, వాహన యజమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఒప్పంద కార్మికులపై వేధింపులు, వేతన బకాయిలు చెల్లించాలి

### ఈ నెల 16నుంచి ఉద్యమం ఉద్భతం ఎల్. వి రమణ వెల్లడి



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): నర్సీపట్నం జిల్లాలో వైద్య విభాగంలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని కార్మికులపై వేధింపులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎల్. వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం నర్సీపట్నం ఏ రియా వైద్య విభాగ ఒప్పంద కార్మికుల సంఘం అధ్వర్యంలో కార్మికులు 15రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కార్మికులు గుత్తే దారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే బిల్లులు రాలేదని అందుకే ఇవ్వ లేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు.దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కల పాలని విజ్ఞప్తి చేశారు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మారిన తరుణం లో కొన్నిచోట్ల ఒప్పంద కార్మికులపై రాజకీయ వేధింపులు పెరిగాయని తెలిపారు. రేపటి నుంచి ఉద్యమం ఉద్భతం చేస్తున్నామని అందులో భాగంగా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య శాఖ అధికారి జిల్లా కార్మిక శాఖ అధికారిలకు ప్రజా ప్రతినిధులుకు సమ్మె నోటిస్ లు యిచ్చి సమ్మెకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో పెదపూడి సత్యవతి, సోమేశ్వరరావు,పార్వతి,దుర్గా,లక్ష్మి,రాము,పద్మ,మల్లేశ్వరి,కమల,వరలక్ష్మి,లావణ్య,దేవి తదితరులు పాల్గొన్నారు

## అదరగొట్టిన వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ మెగా ఫైనల్




విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): విశాఖ లో ఉన్న అన్ని పాఠశాలల్లోని విద్యార్థుల ప్రతిభను బయటకు తీసే విధంగా , వారిని పూర్తిగా సూపర్ స్టార్స్ లా చూపించే వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ మెగా ఈవెంట్, చాలా ఘనంగా జరిగింది. విశ్వనాథ్ కన్వెన్షన్, పోర్ట్ స్టేడియం లో జరిగిన ఈవెంట్ లో ముఖ్య అతిథి గా మాజీ రాజ్య సభ సభ్యులు శ్రీ జి.వి.ఎల్ నరసింహ రావు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు, కసి విశ్వనాథ్,సినీ హీరో కంచర్ల ఉపేంద్ర , ఆత్రా చీఫ్ హబీబ్ అలి విచ్చేసారు. ఒక వైపు నృత్యాలు, ఫ్యాషన్ డ్రెస్, పాటలు, స్పెషల్ టాలెంట్ ఇలా అన్ని రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చూపించారు. మహిళా రక్షణకోసం ప్రత్యేక పాటను విడుదల చేసారు. ప్రీ స్కూల్ విభాగం లో బచ్ పన్, స్కూల్ విభాగం లో రెసో వైజాగ్, డ్యాన్స్ విభాగం లో ప్రెసిడెంషియల్ , విజేతలుగా నిలిచాయి. జయ, పద్దు యాంకరింగ్ , సూపర్ చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ స్పెషల్ ఆక్టు ,20 మంది అందాల విజేతలతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ప్రారంభం ఒక హైలైట్, ఇటీవల బ్యాంకాక్ లో జరిగిన విశ్వ పోటీల విజేతలు కార్తికేయ రెడ్డి, ప్రీతి , యశ్వంత్ ప్రేమ విచ్చేసారు. న్యాయ నిర్ణేతలు గా వ్యక్తిత్వ వికాస నిపుణులు ఉదయ్ కుమార్ అలజంగి, ప్రభా శర్మ, విజయ లక్ష్మి, స్వాతి, యశ్వంత్ వ్యవహరించారు.ఇలాంటి కార్యక్రమాలు వలన పిల్లల్లో పోటీతత్వం పెరిగి విజేత గా నిలుస్తుందని ఇంత భారీ కార్యక్రమం చేసిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ వీరు మామ ను అభినందించారు.

## దూర్వా గణపతిగా నవరాత్రి ముగింపు దర్శనం



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం లో స్వయం భూ కార్య సిద్ధి గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా దూర్వ సహిత పుష్ప ఫల గణపతిగా ఆదివారం దర్శనమిచ్చారు. భక్తులు,ప్రముఖులచే విశేష పూజలు అందుకుంటున్న స్వామి నవరాత్రులు ముగింపు రోజున విశేష అలంకరణ చేశారు. వేకువ జామునే స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, ఆలయ చైర్మన్ ఉప్పల సతీష్ పుణ్య దంపతులు, భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం లక్ష్మీ గణపతి హెూమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, గణపతి ఉత్సవ కమిటీ చైర్మన్ పసుమర్తి సాంబశివరావు, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు, సంగీస విఘ్నేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. పి.ఎస్.పేట. : శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం లో నవరాత్రులు ముగింపు సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు. లక్ష్మీ గణపతి హెూమం, సహస్ర దీపాలంకరణ, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు జరిపించారు. నవరాత్రుల కార్యక్రమాల్లో పలు ఆధ్యాత్మిక కార్యాలు వేద పండితులు ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుత్రేవు శ్యామ్ ప్రసాద్ తెలియజేసారు. సాయంత్రం పుర వీధుల్లో స్వామి వారి నిమజ్జన మహెూత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలియజేసారు.

## అనకాపల్లి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ గా మళ్ళ సంతోష్



విశాఖపట్నం జిలా(**నేటి శుభోదయ**): అనకాపల్లి పట్టణంలో ఎన్టీ రామారావు బెల్లం మార్కెట్ యార్డ్ శ్రీ నాగదుర్గమ్మ గుడి వద్ద జరిగిన నందమూరి కుటుంబం ఫ్యాన్స్ ఎన్నికల్లో భాగంగా బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ నూతన కార్యవర్గం సభ్యులుగా అధ్యక్షులుగా పొలిమేర నాయుడు, అధ్యక్షులు గా మళ్ళ సంతోష్. కార్యదర్శిగా. విల్లురి అప్పలనాయుడు. కోశాధికారిగా. దూలం ప్రసాద్ ఎన్నుకయ్యారు ఈ కార్యక్రమంలో మళ్ళ గణేష్, కారణం శ్రీను వేగి వెంకట్రావు, బోడి వెంకట్రావు కల్పన శ్రీను, మద్దాల భీమేశ్, బొడ్డేడ గిరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## విదేశీ క్రీడలకు విశాఖలో ప్రాధాన్యం కల్పిస్తాం - ఎంపీ శ్రీభరత్

### పికిల్ బాల్ గ్రౌండ్‌ను ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఎండాడ విదేశాల్లో ప్రాచుర్యం పొందిన పికిల్ బాల్ క్రీడను విశాఖలో ప్రారంభించడం గొప్ప ఆనందదాయకమైన విషయం అని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు.



ఎండాడలో రాడిసన్ బ్లూ ఎదుట అత్తిలి స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పికిల్ బాల్ గ్రౌండ్‌ను ఆదివారం ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యువతకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడంలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. విశాఖపట్నం స్పోర్ట్స్ హబ్‌గా ఎదిగేందుకు ఇలాంటి ఆధునిక క్రీడా సదుపాయాలు చాలా అవసరం" అని అన్నారు. ఈ గ్రౌండ్ ద్వారా పికిల్ బాల్ క్రీడా సాంస్కృతిక పరిధిని విశాఖలో మరింత విస్తరింపజేయడమే కాకుండా, యువ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించే అవకాశాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. సమర్థతను పెంచడం, అవకాశాలను అందించడం ద్వారా మన యువ క్రీడాకారులు దేశం తరపున ఉన్నత స్థాయికి చేరుకోవడమే మా లక్ష్యం" అని ఆయన వెల్లడించారు

## నది పరివార ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పి నాగభూషణ్ రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోయర్ మానేరు డ్యామ్.

ముత్తారం మండల ప్రతినిధి(**నేటి శుభోదయ**): సెప్టెంబర్ 16 ఉదయం 9.00 గంటలకు లోయర్ మానేరు డ్యామ్ ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి సుమారు 5000 క్యూసెక్ నీటిని మానేరు నది లోనికి వదులుటకు నిర్ణయం చేయడం జరిగిందని.కావున రెవిన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా మరియు గ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని పి నాగభూషణరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు గాని ,గొర్రెలు మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రె కాపరులు మరియు రైతులు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండవలెనని కోరుతున్నాము. లోయర్ మానేరు జలాశయం దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు పోలీస్,రెవెన్యూ అధికారులకు మరియు ప్రజప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నామని పి. నాగభూషణ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రాభివృద్ధి జరగాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి

### కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచలేశ్వరుడ్ని దర్శించుకున్న హోంమంత్రి అనిత





విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అరుణాచలేశ్వర్వడ్ని కోరుకున్నట్టు రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అరుణాచలం పర్యటనలో భాగంగా కుటుంబసభ్యులతో కలిసి జ్యోతిర్లింగ స్వరూపుడైన ఆ మహాశివుడ్ని కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి అనిత దర్శించుకున్నారు. అంతకు ముందు గిరి ప్రదక్షిణ కూడా చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణ మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## పిడిఎస్ తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న సివిల్ సప్లై మరియు విజిలెన్స్ అధికారులు

### గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పెట్రోల్ బంకు వద్ద సీజ్ చేసిన వాహనం.

### 39 క్వింటాల 80 కేజీల పిడిఎస్ గా గుర్తింపు.



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ) : వాహనంతో కలిపి మొత్తం 11 లక్షల రూపాయలు ఖరీదుగా నిర్ణయించిన అధికారులు. నిందితున్ని అదుపులో తీసుకొని వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు. నిందితుడిపై 6ఎ కేసుతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసిన అధికారులు.





అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం గోనేడలో రైస్ కొనుగోలు చేసి రాజనగరం తరలిస్తుండగా గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పెట్రోల్ బంకు వద్ద రైస్ తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎం ఎస్ ఓ కృష్ణ, విజిలెన్స్ అధికారులు తదితరులు ఉన్నారు.

## స్టీల్ ప్లాంట్ రక్షణకై టిడిపి జనసేనలు మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలి



### టిడిపి జనసేన కేంద్రంపై ఒత్తిడి తెచ్చి స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని డిమాండ్

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును రోజు రోజుకీ ధ్వంసం చేస్తోంది. కావాలని నష్టాల్లోకి నెట్టి ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ల శక్తుల చేతుల్లో పెట్టే కుట్రలో ఉంది. ప్లాంట్ పూర్తిగా మునిగిపోకముందే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసి ప్లాంట్ పరిరక్షణకు పూనుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే లోకనాథం డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును ధ్వంసం చేయడం ఆపి ,సెయిల్ లో విలీనం చేయాలని, టిడిపి జనసేన కేంద్రంపై ఒత్తిడి తెచ్చి స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ నేడు పాత గాజువాక జంక్షన్లో వందలాది మందితో మహాధర్నా కార్యక్రమం నిర్వహించింది. దీనికి కె.లోకనాథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టీల్ జోన్ కార్యదర్శి పి. శ్రీనివాసరాజు అధ్యక్షతన సభ జరిగింది. కార్యక్రమాన్నుద్దేశించి కే లోకనాథం మాట్లాడుతూ మాకు అధికారం ఇస్తే స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపి ,అభివృద్ధి పదంలో నడిపిస్తామని కేంద్ర బిజెపి, రాష్ట్ర టిడిపి జనసేన కూటమి పార్టీలు ఎన్నికల్లో వాగ్దానం చేశాయన్నారు. అధికారం చేపట్టాక మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును రోజురోజుకీ అగాధములోకి నెడుతుంటే టిడిపి జనసేనలు చోద్యం చూడడం దుర్మార్గమన్నారు .ఇది నమ్మిన ప్రజలను వంచించడమేనన్నారు. 32 మంది ప్రాణ బలిదానం, అశేష త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును తెగ నమ్మితే ప్రజలు చూస్తూ ఊరుకోరని బిజెపి టిడిపి జనసేన లకు తగు శాస్తి చెబుతారని హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపకపోతే తన పదవికి రాజీనామా చేసి పోరాటంలో దిగుతానని గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రకటించడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇటువంటి ప్రకటనలు స్టీల్ కార్మికులు ప్రజలు విశ్వసించరని ఆయన అన్నారు. స్టీల్ ప్లాంట్ రక్షణ కన్నా చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రభుత్వాలకు ఏ ప్రయోజనాలు ముఖ్యమని ఆయన నిలదీశారు. వీరికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మోదీని నిలదీసి స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని డిమాండ్ చేశారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ పాలనకు టిడిపి జనసేనలు ఆక్సిజన్ అందిస్తున్నాయి. వీరి మద్దతు లేకుండా మోదీ ప్రభుత్వం మనుగడ సాగించలేదు .ఇంతటి కీలక స్థితిలో ఉండి కూడా స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు.ప్లాంటును కేంద్రం ముంచేస్తుంటే ఇప్పుడు నిలువరించకుండా ఇంకెప్పుడు స్పందిస్తారని నిలదీశారు. టిడిపి కూటమి తక్షణమే రంగంలోకి దిగి స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపించి, సెయిల్ లో విలీనం చేయించాలని, సొంత గనులు ,వర్కింగ్ క్యాపిటల్ సాధించాలని, ప్లాంట్ ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపించాలని ,నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని ,ఆఫీసర్లు పర్మినెంట్ కాంటాక్ట్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జివిఎంసి లో సిపిఎంఫ్లోర్ లీడర్ డాక్టర్ బి గంగారావు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి ఈశ్వరమ్మ కేఎం శ్రీనివాస్ ,బి జగన్, జిల్లా కమిటీ నాయకులు పి.మణి ,వై సత్యవతి, ఎం రాంబాబు ,వి .నరేంద్ర కుమార్ ,వి కృష్ణారావు, స్టీల్ ప్లాంట్ సిఐటియు నాయకులు జే .అయోధ్య రాము,యు రామస్వామి, వైటీ దాస్ ,నమ్మి రమణ, ఎన్ రామారావు ,జి శ్రీనివాసరావు, పి వెంకట రెడ్డి,స్టీల్ ప్లాంట్ ఆఫీసర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే బి టి ప్రసాద్ తదితరులు ప్రసంగిస్తూ ఇటీవల ఎన్నికల్లోరాష్ట్రంలోను , విశాఖ జిల్లాలోనూ టిడిపి జనసేన బిజెపి కూటమి ఎన్నికల్లో ప్రజలు భారీ మెజారిటీలతో గెలిపించారని, విజయం సాధిస్తే స్టీల్ ప్లాంట్ ను రక్షించి అభివృద్ధి బాట పట్టిస్తామన్న వీరు ఆచరణలో అందుకు తగ్గట్టు కృషి చేయడం లేదని విమర్శించారు. ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగకపోతే తాను రాజీనామా చేస్తానన్న గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రకటనపై వీరు స్పందిస్తూ ఎమ్మెల్యే రాజీనామా వల్ల ప్లాంట్ కు ఒరిగేదేమిటిని, ప్లాంటును ముంచేస్తున్న మోడీ ప్రభుత్వానికి తెలుగుదేశం జనసేన లు మద్దతు ఉపసంహరిస్తామని హెచ్చరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ,ఎన్నికల అనంతరం టిడిపి కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు స్టీల్ ప్లాంటును రక్షిస్తామని ప్రకటిస్తున్నారని, ఆచరణలో కేంద్రం రోజు రోజుకీ ముంచేస్తుందని దీనిని ఎందుకు అడ్డుకోవడం లేదని మీరు ప్రశ్నించారు. ప్రజలకు ద్రోహం చేస్తున్న కేంద్ర బీజేపీని నిలదీసి ప్లాంట్ ను రక్షించకపోతే బిజెపి ద్రోహం లో టిడిపి జనసేన కూటమికి భాగస్వామ్యం ఉన్నట్టే ప్రజలు భావిస్తారన్నారు స్టీల్ ప్లాంట్ ధ్వంసాన్ని ఆపి సెయిల్ లో విలీనం చేసి పూర్తిస్థాయి సామర్థ్యంతో ప్లాంట్ నడిచి నిర్వా సితులు,ప్లాంట్ కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కారానికై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ ఉద్యమంలో కార్మికులు ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. మహా ధర్నాలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి మహిళలు, యువత,వివిధ తరగతుల ప్రజానీకం స్టీల్ ప్లాంట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నడి సముద్రంలో ఫిషింగ్ బోటు దగ్ధం

### ఐదుగురు మత్స్యకారులు సురక్షితం

విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): విశాఖపట్నంకు తీరం నడి సముద్రంలో ఫిషింగ్ బోటు అగ్నికి ఆహుతైంది ఐదుగురు మత్స్య కారులు సురక్షితంగా బయట పడ్డారు ఈ ఐదుగురు మత్స్య కారులతో ఆదివారం ఉదయం ఐ.ఎన్.డి.ఏపీ వి 5 ఎం ఎం 495 నెంబర్ గల






వాసుపల్లి అప్పయ్యమ్మకు చెందిన మేకనైజ్డ్ బోటు చేపల వేటకు వెళ్ళింది. మధ్యాహ్నం 12గంటల సమయం లో బోటు ఇంజిన్లో ప్రమాద వశాత్తు అగ్ని మంటలు చెలరేగడంతో బోటు పూర్తిగా దహనమైంది ప్రాణ భయంతో మత్స్యకారులు బోటు నుండి సముద్రంలో దూకేసి తమకు సమీపంలో ఉన్న ఏరుపల్లి ధనరాజుకు చెందిన ఐఎన్డీ ఏపీ వి 5ఎంఎం 894 బోటులో ఆదివారం సాయంత్రం సురక్షితంగా హార్బర్ కు చేరుకొన్నారు. ఒడ్డుకు చేరుకొన్న మత్స్యకారుల్లో వి.గురుమూర్తి ఆర్.నర్సింహులు,గణగల్ల రాము, ఉమ్మడి సత్తయ్య,సురపతి అప్పన్న ఉన్నారు ఈ ఘటన తెలియగానే మత్స్య శాఖ ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ జి.విజయ ఫిషింగ్ హార్బర్ కు చేరుకొని మత్స్యకారుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. జరిగిన ప్రమాదంపై నివేదికను ప్రభుత్వంకు పంపుతామని పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మెకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ సముద్రంలో బోటు కాలిపోవడం దురదృష్టకరమని మత్స్యకారులు ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని ఒడ్డుకు చేరు కున్నారని చెప్పారు బోటు పూర్తిగా కాలిపోయి సముద్రంలో మునిగి పోయిందని రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు తగు పరిహారం చెల్లించాలని కోరారు బోటు ఇంజన్లో మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరిగిందని ఈ ఏడాది జూన్ 15న వేట ప్రారంభమయ్యాక ఇంతవరకు ఆరు బోట్లు ప్రమాదాల కు గురయ్యాయని వాటిలో రెండు అగ్నికి దగ్ధం అయ్యాయని చెప్పారు రైతుల మాదిరిగానే మత్స్యకారులకు ఎప్పటికప్పుడు పరిహారం చెల్లించాలని అప్పుడే మత్స్య పరిశ్రమ కోలుకుంటుందని పేర్కొన్నారు.ఆదివారం నాటి బోటు కాలిపోయిన దుర్ఘటనను విశాఖపట్నం లోక్సభ సభ్యులు ఎం శ్రీ భరత్ కు తెలియజేశామని ఆయన వెంటనే స్పందించి ఈ విషయం ప్రభుత్వంతో మాట్లాడు తానని హామీ ఇచ్చినట్లు మైలపల్లి లక్ష్మణరావుచెప్పారు ఈ కార్య క్రమంలో సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారులతో పాటు రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలా గురువులు,రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్యక్షులు పి.సి.అప్పారావు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గనగల్ల రాజేష్, ఉపాధ్యక్షులు మట్టా రాజు,సెక్రెటరీ మున్నం బాలాజీ, జాయింట్ క్యాషియర్ బడే అనీల్,డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ బి.కె.పట్నాయక్ డాక్ ఇన్స్పెక్టర్ లీలాప్రసాద్ మరియు చీకటి రమేష్, గరికిన రవి,మెరైన్ సీఐ పల్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సంపన్న భారత్‌లో.. పెరుగుతున్న పేదరికం




దేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలంటే, అన్ని వర్గాల ప్రజల ఆదాయాలను, జీవన ప్రమాణాలను పెంచాలి. ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు తగ్గే విధానాలను అవలంబించాలి. అవినీతి నిర్మూలన నిజాయితీగా జరగాలి. దృఢ సంకల్పంతో సమ్మిళిత అభివృద్ధికి పాటుపడితేనే.. దేశ ఆర్థిక వ్యవస్థ పరిణామానికి అర్థం, పరమార్థం ఉంటుంది. రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఉన్న 1985-89 మధ్యకాలంలో దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపిస్తున్నట్లు తరచుగా చెప్పేవారు. దీనిపై అప్పట్లో ఓ ప్రముఖ దినపత్రిక ఓ వ్యంగ్య కార్టూన్ ప్రచురించింది. ప్రధాని రాజీవ్‌గాంధీ కొంతమందిని వెంటబెట్టుకొని ఓ ప్రదేశానికి వెళతారు. అక్కడో వృద్ధుడు మినహా అంతా ఖాళీగా, నిర్మానుష్యంగా ఉంటుంది. రాజీవ్‌గాంధీ ఆశ్చర్యంగా 'ఇక్కడెవరూ లేరేమిటి? ఎక్కడికి వెళ్లారు?' అని అడుగుతారు. అప్పుడావృద్ధుడు.. 'మీరు చాలా ఆలస్యం చేశారు.. అందరూ 22వ శతాబ్దంలోకి వెళ్లిపోయారు' అని సమాధానం ఇస్తాడు. అభివృద్ధిపథంలో భారత్ వేగంగా అడుగులు వేస్తూ ఉండొచ్చు.. కానీ, ప్రపంచంలోని చాలా దేశాలు మనకంటే వడివడిగా దూసుకుపోవడం అన్నది ఓ వాస్తవం. అప్పుడు రాజీవ్‌గాంధీ విషయంలోనైనా, ఇపుడు ప్రధాని నరేంద్రమోదీ కాలంలోనైనా జరుగుతున్నది ఇదే. రాజకీయ నాయకులు సహజంగానే ఆకర్షణీయమైన నినాదాలు ఇస్తుంటారు. ప్రజలలో స్ఫూర్తి రగిలించడానికి అవి అవసరం. కానీ, వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నప్పుడు ప్రజలను ఏమార్చడం సాధ్యం కాదు. భారత్ త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని పదేపదే నమ్మకంగా చెబుతున్నారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన 2014 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 10వ స్థానంలో ఉంది. దశాబ్దకాలంలో 3.7 ట్రిలియన్ల డాలర్లతో 5వ స్థానానికి చేరుకొన్నమాట నిజమే. అయితే, ఆర్థిక గణాంకాలు దేశ వాస్తవ ముఖచిత్రాన్ని ప్రతిబింబిస్తాయా అన్నదే ప్రశ్న. ఇటీవల 'హురున్ ఇండియా రిచ్ లిస్ట్-2024' ప్రకటించిన తాజా నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలో 534 మంది బిలియనీర్లు ఉన్నారు. ఒక్క ఏడాది వ్యవధిలోనే భారతదేశంలో 75 మంది బిలియనీర్లు పెరిగారు. దేశంలో రూ.1000 కోట్లు పైబడి సంపద ఉన్న వారి సంఖ్య 1,539. ఇందులో 5,000 కోట్ల సంపద గలిగినవారు 534. కాగా, నల్లధనాన్ని పరిగణనలోకి తీసుకొంటే, అనధికార లెక్కల ప్రకారం దేశంలో రూ.1000 కోట్లు సంపద గలిగినవారి సంఖ్య 5,000 దాటుతుంది. ఇందులో రియల్టర్లు, పారిశ్రామికవేత్తలు, సినీనటులు, స్టార్టప్ ప్రమోటర్లు.. ఇలా 20 రంగాలకు చెందిన వారున్నట్లు 'హురున్ ఇండియా' నివేదిక తెలిపింది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొన్నప్పుడు దేశం ఆర్థికంగా బలోపేతం అయినట్లు కనబడుతుంది. దేశంలో బిలియనీర్ల సంఖ్య పెరుగుతున్నకొద్దీ.. దేశ ప్రజల తలసరి ఆదాయం అదే దామాషాలో పెరుగుతుంది. గత దశాబ్దకాలంలో భారత్ తలసరి ఆదాయం 95శాతం పెరిగినట్లు ఐఎంఎఫ్ నివేదిక తెలిపింది. 2014లో 5,187 డాలర్లుగా ఉన్న భారత్ తలసరి ఆదాయం 2024 మార్చి చివరి నాటికి 10,123 డాలర్లకు పెరిగింది. ఈ గణాంకాల ప్రకారం అదానీ, అంబానీ తదితర దేశ బిలియనీర్ల సగటు తలసరి ఆదాయం 10,123 డాలర్లుగా లెక్కిస్తే ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో, దేశంలో 143 కోట్ల మందిలో 30శాతంగా ఉన్న పేదల సగటు ఆదాయం అంతే ఉందని చెప్పినపుడు కూడా నవ్వు కాదు, బాధ కలుగుతుంది. 2030 నాటికి 7 ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తే మంచిదే. కానీ, ఒకవైపు సంపద పెరుగుతున్నా దేశంలో పేదరికం పెరగడం చూసినపుడు మనం అనుసరిస్తున్న విధానాలలో ఎంత లోపం ఉన్నదో అర్థమవుతున్నది. 2022 గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 191 దేశాల జాబితాలో భారత్ స్థానం 127. దేశంలో ప్రజల మధ్య పెరిగిపోతున్న ఆర్థిక అంతరాలను, పేదరికాన్ని తగ్గించనంతవరకు.. దేశం ఆర్థిక ప్రబలశక్తిగా ఎదిగినా ప్రయోజనమేమీ ఉండదు. దీనిని దృష్టిలో పెట్టుకొనే రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు.. భారతదేశం మూడవ ఆర్థికశక్తిగా రూపాంతరం చెందినా పేద దేశంగానే ఉంటుందని తేటతెల్లం చేశారు. అలాగే బ్రిక్స్, జీ-20 దేశాలన్నింటిలోను భారత్ పేద దేశంగా ఉందని ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. 143 కోట్ల జనాభా గల భారత్‌లో వస్తు, ఆహార వినిమయం అధికం కనుక సహజంగానే ఆర్థిక వ్యవస్థ పెద్దదిగా ఉంటుంది. ఇక, దేశంలో ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు తగ్గాలంటే.. పేద, మధ్య తరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడిన వ్యవసాయం, ఉత్పత్తిరంగాలు, అసంఘటిత రంగాలలో ఆదాయాలు పెరగాలి. ఆదాయాలు పెరిగితేనే పేదరికం తగ్గుతుంది. మరి ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయా? ప్రస్తుతం దేశంలో ఏటా సగటున 330 మిలియన్ల టన్నుల ఆహారధాన్యాలు పండుతున్నాయి. ఇందులో వరి, గోధుమ 80శాతం ఆక్రమిస్తున్నాయి. ఈ రెండు పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు అందడం లేదు. అంటే, 80శాతం రైతాంగం ఆదాయం పెరగకపోగా.. నష్టాలతోనే సాగు చేస్తున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, చైనాలతోపాటు ఫ్రాన్స్, బ్రెజిల్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలలో సేవల రంగంతో పాటు ఉత్పత్తి రంగం సమాంతరంగా అభివృద్ధి చెందుతుండగా, భారత్‌లో ఉత్పత్తి రంగం వాటా 2023 నాటికి జీడీపీలో 17శాతంకు పడిపోయింది. కానీ, సేవల రంగం మాత్రం 55శాతంకు విస్తరించింది. అయితే, కోవిడ్ కాలంలో మూడేళ్లపాటు సేవల రంగం కుదేలయింది. ఉత్పత్తి రంగాన్ని నిర్లక్ష్యం చేసి సేవలరంగాన్ని నమ్ముకొంటే.. జరిగే అనర్థాలేమిటో తెలిసొచ్చినా.. ఉత్పత్తి రంగాన్ని పునరుజ్జీవింపజేసే చర్యలు చెప్పుకోదగ్గవిగా లేవు. ముఖ్యంగా దేశంలో దాదాపు 20 కోట్ల మంది ఆధారపడిన సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల్ని బతికించుకొంటే తప్ప.. దానిపై ఆధారపడిన ప్రజల ఆదాయాలు మెరుగుపడవు. ఇక, దేశంలో 40శాతంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగకల్పన ద్వారానే వారి ఆదాయాల్ని మెరుగుపర్చడం సాధ్యపడుతుంది. నూతనంగా ఉద్యోగాలను సృష్టించే రంగాలకు ఊతం ఇవ్వడంతోపాటు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలు భారం అవుతుందనే ఉద్దేశంతో ఖాళీలు భర్తీ చేయకపోతే, ప్రజలకు అందే సేవలు నాసిరకంగా ఉంటాయి. ఇప్పటికే విద్య, వైద్యం వంటి కీలకరంగాలలో తగినంత మంది సిబ్బందిలేక ప్రజలు ఖరీదైన ప్రైవేటు రంగ సేవలు వినియోగించుకోవాల్సి వస్తోంది. అదేవిధంగా, ఉపాధిరంగంలో అవకాశాలు పొందడానికి యువతకు అవసరమైన నైపుణ్యాలు కల్పించడం ఎంతో ముఖ్యం. తగిన నైపుణ్యాలు లేనందువల్ల తక్కువ వేతనంతో పనిచేయించుకొంటున్న పరిస్థితి దేశంలోని అన్ని రంగాలలో కనబడుతుంది. నైపుణ్యలేమి వల్ల యువత తీవ్రంగా నష్టపోతున్నారు. అరకొర ఆదాయం అందే ఉద్యోగాలతో సరిపెట్టుకొంటున్నారు. నైపుణ్యాలను అందించే శిక్షణ కార్యక్రమాలు దేశమంతటా అందుబాటులోకి వస్తే.. యువతకు మేలు జరిగి, వారి ఆదాయాలు మెరుగవుతాయి. 2030 నాటికి భారత్ 7 ట్రిలియన్ల వ్యవస్థగా మారుతున్నదని ఘనమైన అంచనా వేస్తున్నారుగానీ, ఈ ఆరేళ్లలో జనాభా పెరుగుదల ఎంత ఉంటుంది? పెరుగుతున్న జనాభాకు ఉపాధి రంగాలలో ఎన్ని ఉద్యోగాలు అవసరం అవుతాయి? అందుకు అనుగుణంగా ఎటువంటి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి? అనే అంశాలపై దృష్టి పెట్టాలి. ఇటీవల భారత్‌లో పర్యటించిన ఐఎంఎఫ్ డిప్యూటీ డైరక్టర్ గీతా గోపినాథ్ తెలిపిన అంచనా ప్రకారం 2030 నాటికి భారత్‌లో కొత్తగా 14.8 కోట్ల ఉద్యోగాలను కల్పించాలి. ప్రజల ఆదాయాలు మెరుగుపడితేనే ఆర్థిక అంతరాలు తగ్గుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు అనుసరించే నమూనా అదే. అభివృద్ధి చెందిన దేశాలలో అసంఘటిత రంగంలో కూడా ఉద్యోగులకు మెరుగైన జీతభత్యాలను పటిష్టవంతమైన కార్మికచట్టాల ద్వారా అమలు చేస్తున్నారు. ఇక, దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతి.. అభివృద్ధి ఫలాలను ప్రజలకు దూరం చేస్తోంది. గత ఐదేళ్లలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే దాదాపు లక్షన్నర కోట్ల ప్రజా సంపదను నాటి పాలకులు కొల్లగొట్టారన్న వాస్తవాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. సహజ వనరులు దుర్వినియోగం అయితే దేశ సంపద పెరగదు. ప్రధాని నరేంద్రమోదీ గత పదేళ్లలో చాలావరకు అవినీతిని అరికట్టగలిగారు. అయితే దేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలంటే, అన్ని వర్గాల ప్రజల ఆదాయాలను, జీవన ప్రమాణాలను పెంచాలి. ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు తగ్గే విధానాలను అవలంబించాలి. అవినీతి నిర్మూలన నిజాయితీగా జరగాలి. దృఢ సంకల్పంతో సమ్మిళిత అభివృద్ధికి పాటుపడితేనే.. పెరిగే దేశ ఆర్థిక వ్యవస్థ పరిణామానికి అర్థం, పరమార్థం ఉంటుంది. లేకుంటే దేశంలో సంపదా పెరుగుతుందీ, పేదరికమూ పెరుగుతుంది.

# ఓజోన్ ఆకాశ రక్ష




ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపించలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? అన్న ప్రశ్నకు 'రేర్ ఎర్త్ హైపోథిసిస్' అనే సిద్ధాంతం జవాబు చెబుతుంది. జీవం ఏర్పడటానికీ, తెలివితేటలు సంతరించుకోవడానికీ, మనుగడ కొనసాగించడానికీ చాలా సంక్లిష్టమైన వాతావరణం కావాలి. ఏదో ఒక్క పరిస్థితి అనుకూలించినంత మాత్రాన ఇది జరగదు. సూర్యుడి నుంచి భూమి ఉండే దూరం, ఆ భూమి వాలుగా తిరగడం, గురుత్వాకర్షణ శక్తి, ఇక్కడి నేల తీరు, నీటి లభ్యత, వాయువుల శాతం అన్నీ కలిసి అరుదైన జీవులు బతికేందుకు కావాల్సిన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ఈ పరిస్థితులలో ఓ ముఖ్యమైన వ్యవస్థ- ఓజోన్ పొర. ఈ రక్ష ఛత్రం లేకపోతే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు మనను తాకుతాయి. నిలువునా దహించేస్తాయి. భూమి నిలువెల్లా మండిపోతుంది. సున్నితమైన మనుషుల చర్మాల మీద ఆ ప్రభావం మరింత ప్రతికూలం. ఒక్కమాటలో చెప్పాలంటే వెల్డింగ్ మంట కింద నేరుగా నిలబడినట్టే! తల్లి గర్భంలోని మాయపొరలా మనల్ని సంరక్షిస్తున్న ఆ ఓజోన్ పొరకు మన చేజేతులారా చిల్లులు పెట్టేస్తున్నాం. ఇది కచ్చితంగా మానవాళి స్వయంకృతాపరాధమే! ఓజోన్ అనే మాట మనకు కొత్త కాదు. ఓ నలభై ఏళ్ల నుంచి రకరకాల కథనాలు వింటూనే ఉన్నాం. ఓజోన్ పొర చిల్లుపడిందనీ, దానికి మానవ తప్పిదాలే కారణాలనీ చదువుతున్నాం. కొన్ని పరిశ్రమలు, కొద్ది దేశాలు కారణంగానే ఇలా జరిగిందన్న బలమైన అభిప్రాయం ఏర్పడింది. కానీ, ఇంట్లో మన మానాన మనం టీవీ చూస్తూ, పని సాగిస్తూ, వంట చేస్తూ, పడుకుంటూ బుద్ధిగా, భద్రంగా ఉండే మన చర్యలు నేరుగా ఆ ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయంటే నమ్మలేం, ఒప్పుకోం! కానీ ఇది నిజం. సమష్టిగానూ, ప్రత్యక్షంగానూ మనం చేసే చాలా పనులు ఓజోన్ పొరకు విఘాతం కలిగిస్తున్నాయి. ఈ విషయం గురించి మరింత ప్రచారం చేసేందుకే ఏటా సెప్టెంబరు 16న 'ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు.







## సంతృప్తికరమైన గతం!


1970లలో కొంతమంది శాస్త్రవేత్తల పరిశోధనతో ఈ ప్రయాణం మొదలైంది. అప్పటికే నిత్యజీవితంలో భాగమైపోయిన 'సీఎఫ్‌సీ' అనే వాయువులు నేరుగా వాతావరణంలోకి కలిసిపోయి, ఓజోన్ పొర వరకూ వెళు_న్నాయనీ అక్కడి ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తున్నాయని వారు కనుగొన్నారు. ఈ విషయాన్ని పరిశోధించిన కొందరికి నోబెల్ బహుమతి దక్కింది. ఈ విషయాన్ని అటు ప్రభుత్వాలు ఇటు పర్యావరణవేత్తలు తీవ్రంగా పరిగణించడంతో ఓజోన్ పొరకు విఘాతం కలిగించే రసాయనాలను నియంత్రించాలనే ఆచరణ మొదలైంది. 1987లో కెనడాలోని మాంట్రియల్ నగరంలో జరిగిన 'ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం' సమావేశంలో కార్యాచరణకు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే, చాలామందికి ఐక్యరాజ్యసమితి పరిధుల మీదా, ప్రభావం మీదా తీవ్రమైన అపనమ్మకాలు ఉంటాయి. ఈ మాంట్రియల్ ప్రొటోకాల్‌ను అందుకు జవాబుగా భావిస్తుంటారు. కానీ, ఈ విషయంలో అందుకు భిన్నంగా జరగడం విశేషం. ఐరాస సభ్యదేశాలన్నీ ఒక్కతాటి మీదకు రావడమే కాకుండా నాటి ఒప్పందాన్ని చాలా నిబద్ధతతో అమలు చేశాయి. 1980లలో కనిపించిన ఓజోన్ పొర చిల్లు చాలావరకు పూడుకుపోవడమే ఇందుకు నిదర్శనం. 1987 సెప్టెంబర్ 16 నాడు ఈ మాంట్రియల్ ఒప్పందానికి నాంది పలికారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుతున్నారు.

## వెంటాడే శత్రువు సీఎఫ్‌సీ

రిఫ్రిజిరేటర్లను కనిపెట్టిన కొత్తలో వాటిలో పదార్థాలను చల్లబరిచేందుకు అమోనియా, మీథేన్, సల్ఫర్ డయాక్సైడ్ లాంటి వాయువులను ఉపయోగించేవారు. వీటివల్ల అగ్ని ప్రమాదాలు జరగడం, ఫ్రిజ్‌లో పెట్టిన పదార్థాలు వాసన రావడం లాంటి సమస్యలు ఉండేవి. ఇందుకు విరుగుడుగా క్లోరిన్, ఫ్లోరిన్, కార్బన్ అణువులను కలిపిన సీఎఫ్‌సీలను రూపొందించారు. వీటి తయారీ తేలిక, ప్రమాదాలు తక్కువ. కాబట్టి 1930ల నుంచి విచ్చలవిడిగా వీటి వాడకం మొదలైంది. ఈ సీఎఫ్‌సీకి హైడ్రోజన్ కలిపితే వచ్చే హెచ్‌సీఎఫ్‌సీలు కూడా వినియోగంలోకి వచ్చాయి. ఓ రకంగా వీటి ఆవిష్కరణ సంచలనమే. ఎయిర్ కండిషనర్ లాంటి పరికరాల పనితీరును అవి మార్చేశాయి. సీఎఫ్‌సీ అంటే కేవలం ఒకే పదార్థం కాదు. ఇందులో చాలా రకాలుంటాయి. వీటి అణువుల కలయికలో మార్పులు, చేర్పులు చేస్తూ క్లోరోడైఫ్లోరోమీథేన్, క్లోరోఫ్లోరోమీథేన్, బ్రోమోక్లోరోడైఫ్లోరోమీథేన్ ఇలా రకరకాల రసాయనాలను సృష్టించారు. వీటి వాడకం కేవలం ఫ్రిజ్‌లు, ఏసీలకు మాత్రమే పరిమితం కాలేదు. మంటలను ఆర్పేందుకు, ప్యాకింగ్ చేసేందుకు, యంత్రాలను శుభ్రం చేసేందుకు ఇలా చాలా సందర్భాలలో వినియోగించడం మొదలుపెట్టారు. ఫోమ్ తరహా నిర్మాణం ఏర్పడేందుకు (బ్లోయింగ్ ఏజెంట్), బాటిల్ లోపల ఉన్న ద్రవం వాయువు రూపంలో బయటికి వచ్చేందుకు (ఏరోసోల్) సీఎఫ్‌సీలను విచ్చలవిడిగా వాడేశారు. దీనర్థం మన పరుపుల్లో వాడే ఫోమ్, డియోడరెంట్లకి వాడే స్ప్రే, కుర్చీలకు వాడే ప్లాస్టిక్ అన్నిటిలోనూ సీఎఫ్‌సీ ఉండేదన్నమాట. ఇంత అమాయకంగా కనిపిస్తూ, విశ్వవ్యాప్తం అయిపోయిన సీఎఫ్‌సీలు ఓజోన్‌కు చిల్లుపెడతాయనే ఆవిష్కరణ ప్రపంచానికి ఓ షాక్!

## అనూహ్యమైన నష్టం!

1980ల నాటికి సీఎఫ్‌సీలతో తయారయ్యే పదార్థాలు కొన్ని లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఇవి ఓజోన్ పొరను విచ్ఛిన్నం చేస్తాయనే వాదన ఆశ్చర్యంగా ఉండవచ్చు కానీ జరిగింది అదే. సీఎఫ్‌సీ అణువులు భూమి ఉపరితలాన్ని చేరుకోగానే, సూర్యరశ్మి వల్ల అందులోని క్లోరిన్ అణువు విడిపోతుంది. ఇక ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువుల కలయిక (ఓ3). సీఎఫ్‌సీ నుంచి విడిపోయిన క్లోరిన్ అణువు, ఓ3 లోని ఒక ఆక్సిజన్ కణంతో కలుస్తుంది. దాంతో ఓ3 కాస్తా 02 గా మారిపోయి వాతావరణంలో కలిసిపోతుంది. ఇది ఒకసారి జరిగితే పెద్ద సమస్య కాకపోవచ్చు. మళ్లీ మళ్లీ క్లోరిన్ అణువు విడిపోవడం, అక్కడ ఉన్న ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేయడం ఇలా దాదాపు లక్షసార్లు జరుగుతుందట. అంటే! ఒకే ఒక్క సీఎఫ్‌సీ అణువు వల్ల లక్ష ఓజోన్ అణువులు నాశనం అయిపోతాయి. సీఎఫ్‌సీల కోసం వాడే మరో రసాయనమైన బ్రోమిన్ మరింత ప్రమాదకరమని చెబుతారు. ఇక్కడ మనం గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే ఓజోన్ పొర అని పేరు ఉన్నంత మాత్రాన అది వ్యాపించి ఉన్నంతమేరా దట్టంగా ఓజోన్ అణువులు ఉంటాయని కాదు. అవి ఆ పొరలో తేలుతూ ఉంటాయంతే! ఓ 15 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఆ పొరలోని ఓజోన్ అణువులను కనుక దగ్గరికి నొక్కితే కేవలం మూడు మిల్లీమీటర్ల మందాన మాత్రమే ఆ పొర ఉంటుంది. దీన్నిబట్టి అవి ఎంత అపురూపమో అర్థమవుతుంది.




## నిరంతరం యుద్ధం!

1970ల నాటికి కానీ సీఎఫ్‌సీల వల్ల జరిగే హాని గురించి లోకానికి తెలియలేదు. అప్పటికే ఆ సాంకేతికతతో వాడే కొన్ని లక్షల ఫ్రిజ్‌లు, ఏసీలు లోకాన్ని ముంచెత్తాయి. పైగా సీఎఫ్‌సీలతో రూపొందించిన పాత వస్తువులను రీసైకిల్ చేసినప్పుడు కూడా కొంత నష్టం జరుగుతుంది. అందుకే ఈ రసాయనాలను పూర్తిగా నిషేధించిన తర్వాత కూడా వాటి ప్రభావం మరో 50 ఏళ్ల వరకూ ఉంటుందని అంచనా. పైగా ఈ సీఎఫ్‌సీ సాంకేతికత మీద ఆధారపడే డ్యూపాంట్ లాంటి కొన్ని సంస్థలు మొదట్లో తమ ఉత్పత్తులు హానికరమనే విషయాన్ని ఒప్పుకోలేదు. కానీ, ఓజోన్ పొర ఎన్నడూ లేనంత దారుణంగా పలచబడిందనే శాస్త్రవేత్తల హెచ్చరికతో ఐరాసలోని సభ్యదేశాలు మాంట్రియల్ ఒప్పందానికి సిద్ధపడక తప్పలేదు. ఆ తర్వాత క్యోటో ప్రోటొకాల్, కిగాలి అమెండ్‌మెంట్ లాంటి మరిన్ని ఒప్పందాలతో సీఎఫ్‌సీ, హెచ్‌సీఎఫ్‌సీ, (hydrochlorofluorocarbons)ల మీద ఉక్కుపాదం మోపాయి. ఇదంతా ఒక్కరోజులో జరిగింది కాదు. అలా సాధ్యమూ కాదు. కొన్ని దశాబ్దాల మేర పరుచుకున్న ప్రయాణమిది. ఇప్పటికీ అనధికారికంగా చైనాలో వీటి వినియోగం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వైద్యం లాంటి అత్యవసర పరిస్థితుల్లోనూ వీటి వినియోగం ఉంది. కానీ, మునుపటితో పోలిస్తే వాటి ఉనికి దాదాపు 99 శాతం తగ్గిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

## ఓజోన్ పల్చబడితే..

సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే ఓజోన్ పొర కనుక పల్చబడితే భూమ్మీద ఉన్న సకల జీవరాశుల మీదా కచ్చితమైన, స్పష్టమైన ప్రభావం ఉంటుంది. మనుషులులో ఇది చర్మవ్యాధులు, క్యాన్సర్, శుక్లాలు, కంటిచూపు కోల్పోవడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఎలాంటి రక్షణా లేని జంతువుల శరీరాల మీద దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. నీటిలో తేలియాడే చిన్న నాచులాంటి పదార్థాలను 'ఫైటోప్లాంక్టన్' అంటారు. చిన్న చేపలు వీటిని తినే బతుకుతాయి.



వాటిని తిని పెద్ద చేపలు ఇలా సముద్ర జీవుల ఆహర వలయానికి ఈ ఫైటోప్లాంక్టన్స్ చాలా కీలకం. అతినీలలోహిత కిరణాలు వీటిని నాశనం చేస్తాయి. ఫలితంగా సముద్రంలో జీవరాశి తగ్గిపోతుంది. చెట్ల మీద అతినీలలోహిత కిరణాల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. ఆకుల పరిమాణం తగ్గిపోవడం, అవి సూర్యరశ్మి నుంచి ఆహారం తయారుచేసుకోలేకపోవడం కనిపిస్తుంది. పూలు, పండ్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. త్వరగా చీడపీడలకు గురవుతాయి.ఓజోన్ పొర పల్చబడటం వల్ల కలిగే నష్టాల జాబితా చాలా పెద్దదే. ఒక్కమాటలో చెప్పాలంటే మాత్రం అది ప్రాణాంతకం!

## అయినా మనిషి మారలేదు!

సీఎఫ్‌సీలను నిషేధించేసినంత మాత్రాన, ఓజోన్ పొర క్షేమంగా ఉన్నట్టు కాదు. తెలిసో, తెలియకో, పట్టించుకోకనో మనం చేసే పనులు, వాడే ఉత్పత్తులు నేరుగా ఓజోన్ పొరకు ఎక్కుపెడుతున్నాయి. ఉదాహరణకు క్లోరిన్ వాడకం! నీళ్లలో బ్యాక్టీరియాను చంపడం దగ్గర నుంచీ, కాగితం తయారీ వరకూ చాలా చోట్ల క్లోరిన్ ఉపయోగిస్తారు. నిస్సందేహంగా ఇది పర్యావరణానికి ప్రమాదకరమే. ఇక బ్రోమిన్ పరిస్థితి కూడా ఇంతే! రంగులు, పురుగుమందులు, మందులు లాంటి ఉత్పత్తులలో బ్రోమిన్ వాడకం విచ్చలవిడిగా కనిపిస్తుంది. ఇప్పటి ఏసీలలో, ఫ్రిజ్‌లలో సీఎఫ్‌సీలు లేవని సంబరపడిపోవడానికి వీల్లేదు. వాటిని విచ్చలవిడిగా వాడటం వల్ల చాలా కరెంటే ఖర్చవుతుంది. మరి ఆ విద్యుత్తును ఎలా ఉత్పత్తి చేస్తున్నాం? ఇప్పటికీ లోకంలో 80 శాతం విద్యుత్తు బొగ్గు, గ్యాస్ లాంటి పరిమిత వనరుల నుంచే తయారుచేస్తున్నారు. వీటిని విద్యుత్తు కిందకి మార్చే ప్రక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు అంతులేనంతగా వెలువడుతున్నాయి. ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయి. డియోడరెంట్ల నుంచి పురుగుమందుల వరకూ'ఏరోసోల్' అనే సాంకేతికత మీదే ఆధారపడుతున్నాం. ఇలా బటన్ నొక్కగానే, అలా ద్రవం బయటకు చిమ్మాలని మన అంచనా. కానీ, ఈ ప్రక్రియ కోసం చాలా హానికారక రసాయనాలను వాడతారని గమనించం. అంతేకాదు. బాటిల్ నుంచి బయటకు వచ్చిన సూక్ష్మమైన 'ఏరోసోల్స్' గాలిలో తేలియాడుతూ ఉంటాయి. సూర్యకాంతిని అడ్డుకోవడం నుంచి దుమ్మును చేర్చుకోవడం వరకూ ఇవి సవాలక్ష సమస్యలకు దారి తీస్తున్నాయి. రోజురోజుకూ మాంసాహారం పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. అప్పుడప్పుడు తినే అలవాటును మించి మాంసాహారాన్ని భుజిస్తున్నారు. కార్బన్ డై ఆక్సైడ్ కంటే ప్రమాదకరమైన నైట్రస్ ఆక్సైడ్, మీథేన్ పెరిగిపోవడానికి ఇది ముఖ్య కారణం. ఓ అంచనా ప్రకారం మనం ఉత్పత్తి చేస్తున్న మొత్తం నైట్రస్ ఆక్సైడ్‌లో 65 శాతం పశువుల పెంపకం నుంచే వెలువడుతున్నది.

## చిన్నచిన్న చర్యలతో చెక్!

ఇంధన వనరుల్ని అది కరెంటు కావచ్చు, పెట్రోల్ కావచ్చు! ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. చాలామంది బ్యాటరీ వాహనాలు వాడుతున్నాం కదా అని సంబరపడుతుంటారు. కానీ దాన్నికూడా విద్యుత్తుతో చార్జ్ చేయాల్సిందే కదా! ప్రభుత్వాలు సహజమైన లేదా తక్కువ రసాయనాలతో పనిచేసే ఉత్పత్తులను ప్రోత్సహించాలి. ఉదాహరణకు అయస్కాంత క్షేత్ర ఆధారంగా రూపొందించే రిఫ్రిజిరేటర్లలలో ఎలాంటి రసాయనం వాడాల్సిన పనీ లేదు. వాటికి విద్యుత్ కూడా చాలా తక్కువ ఖర్చవుతుంది. మన ఇళ్లలో వాసనలు పోయేందుకు, మరకలు వీడేందుకు ఘాటైన కెమికల్స్ వాడే అలవాటు పెరిగిపోయింది. వీటిలో క్లోరిన్ లాంటి పదార్థాలు చాలా ఎక్కువగా, ప్రమాదకర స్థాయిలో ఉండే అవకాశం ఉంది. వాడిపారేసే (సింగిల్ యూసేజ్) ఉత్పత్తుల వాడకం తగ్గించడం వల్ల వృథా తగ్గడమే కాకుండా, ప్లాస్టిక్ లాంటి పదార్థాల స్థాయి తగ్గుతుంది. భూమికి భారం, కష్టం ఉండవు. రంగులైనా, సుగంధ ద్రవ్యాలైనా, ఆహార పదార్థాలైనా మన నిత్య జీవితంలో వాడే ప్రతి ఉత్పత్తీ వీలైనంత సహజంగా ఉండేట్లు చూసుకుంటే చాలు. మాంట్రియల్ ఒప్పందం పుణ్యమా అని ఐరాసలోని సభ్యదేశాలన్నీ తీసుకున్న చొరవ వల్ల 1990ల నాటికి ఓజోన్ పొర మళ్లీ పుంజుకోవడాన్ని గమనించారు. కానీ ఇంతకుముందు అనుకున్నట్టు ఓసారి వాతావరణంలోకి చేరిన సీఎఫ్‌సీల ప్రభావం కొన్ని దశాబ్దాల వరకూ ఉంటుంది. అందుకే ఓజోన్ పొర ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడానికి మరో 50 ఏళ్లు పడుతుందని అంచనా! అది సాధ్యమా కాదా అన్నది మన చేతుల్లోనే ఉంది.

## ధ్రువ ప్రాంతాల్లోనే ఎందుకు?

ఓజోన్ పొర అంటార్కిటిక్ దగ్గర మాత్రమే పల్చబడటం చూసి మొదట్లో ఇది సహజ పరిణామం అని వాదించేవారు. అక్కడ ఉండే ఉష్ణోగ్రతల వల్ల ఓజోన్ పొర కొంత పల్చబడే మాట వాస్తవమే. కానీ అక్కడ స్తబ్ధుగా, అతి శీతలంగా ఉండే వాతావరణంలో క్లోరిన్, బ్రోమిన్‌ల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందని తేలింది. అంతేకాదు అక్కడి చీకటి వాతావరణంలో సీఎఫ్‌సీ అణువులు నెలల తరబడి పేరుకుని ఉంటాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎప్పుడైతే ఒక్కసారిగా సూర్యరశ్మి వాటిని తాకుతుందో ఓ విస్ఫోటనం లాంటి చర్యకు దారితీస్తుంది. ఫలితంగా ఓజోన్ చిల్లు అక్కడే కనిపిస్తున్నది.

## భారత్ భేష్!

ఓజోన్ పొరను విచ్ఛిన్నం చేసే పదార్థాలను ఓజోన్ డిప్లిటింగ్ సబ్‌స్టెన్సెస్ (ఓడీఎస్)గా పిలుస్తారు. వీటి విషయంలో మన దేశం చాలా కఠినంగానే వ్యవహరిస్తున్నది. ఇందుకోసం అటవీ పర్యావరణ శాఖలో 'ఓజోన్ సెల్' పేరిట ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటుచేసింది. కఠినమైన నిబంధనలూ చేర్చింది. 2010 నుంచి సీఎఫ్‌సీలు, 2020 నుంచి హెచ్‌సీఎఫ్‌సీల ఉత్పత్తిని నిలిపివేయాలని హెచ్చరించింది.


## గ్రీన్ హౌజ్ గ్యాసెస్

భూతాపం పెరగడానికి గ్రీన్ హౌజ్ వాయువులు ఓ ముఖ్య కారణమని మనకు తెలుసు. వీటితో భూతాపం పెరగడం వల్ల రుతువులు అస్తవ్యస్తం అయిపోవడం, ఊపిరితిత్తుల సమస్యలు, సముద్ర మట్టం పెరగడం లాంటి సమస్యలతోపాటు ఓజోన్ పొర కూడా దెబ్బతింటుంది. మనం చెప్పుకొంటున్న సీఎఫ్‌సీలతోపాటుగా కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ లాంటి వాయువులు కూడా ఈ గ్రీన్ హౌజ్ వాయువులలో భాగమే. కాబట్టి ఓజోన్‌పొరతో పాటుగా భూమి కూడా సురక్షితంగా ఉండేందుకు ఈ వాయువుల్ని విడుదల చేసే పనులు కూడా మానుకోవాలని సూచిస్తున్నారు. ఉదాహరణకు ఇంధనాలను మండించడం వల్ల కర్బన వాయువు విడుదల అవుతుంది, ఎరువుల విచ్చలవిడి వాడకం వల్ల నైట్రస్ వాయువు ఉత్పత్తి అవుతుంది. కాబట్టి వీటి మీద కూడా వీలైనన్ని పరిమితులు విధించాలన్న వాదన బలపడుతున్నది.

## అనూహ్యమైన కారణాలు

సీఎఫ్‌సీలు, గ్రీన్ హౌజ్ వాయువులు లాంటి పరిస్థితులు మానవ తప్పిదాల వల్ల ఓజోన్ పల్చబడుతుందని తెలిసిందే. దీంతోపాటు కొన్ని అనూహ్యమైన కారణాలు కూడా ఈ పరిస్థితికి కారణం అవుతాయి

1. రాకెట్లను ప్రయోగించినప్పుడు, వాటినుంచి భారీ మొత్తంలో విడుదల అయ్యే ప్రమాదకర వాయువులు నేరుగా ఓజోన్ పొరను విచ్ఛిన్నం చేస్తున్నాయని తేలింది. ప్రతి చిన్న సంస్థా, దేశమూ అపరిమితంగా చేస్తున్నఈ రాకెట్ ప్రయోగాల వల్ల 2050 నాటికి ఓజోన్ పొరకు తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. 2. అగ్నిపర్వతాల నుంచి వెలువడే హైడ్రోజన్ క్లోరైడ్ లాంటి రసాయనాలు ఓజోన్ పొరకు హాని చేస్తున్నాయని దశాబ్దాల క్రితమే గ్రహించారు. 3. సముద్రపు అలల వల్ల అందులో సహజంగా ఉండే క్లోరిన్ వాతావరణంలోకి కలుస్తుంది. అది నిదానంగా ఓజోన్ వరకూ చేరే ప్రమాదం ఉంటుంది. ఇవే కాకుండా సూర్యుడి నుంచి వచ్చే వేడిని ప్రభావితం చేసే సన్ స్పాట్స్, స్ట్రాటోస్పియర్ (ఓజోన్ పొర ఉండే భాగం)లో పీడనం కూడా ఓజోన్ పొర మీద ప్రతికూల ప్రభావం చూపిస్తాయి.



శుభోదయం

సంపాదకీయం

# ఈ బద్ధకం వదిలేద్దాం!

## (విశ్లేషణ)

ఆరోగ్యమే మహాభాగ్యమంటాం. ఆరోగ్యంగా ఉండేందుకు కనీసపాటి శ్రమైనా చేస్తున్నామా? శారీరక శ్రమ, క్రమం తప్పని కదలికల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసినా, భారతీయులు బద్ధకపు జీవనశైలినే అనుసరిస్తున్నారట. క్రియాశీలక జీవనవిధానానికి సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కొన్ని మార్గదర్శకాలు పేర్కొంది. కానీ, మన దేశం నుంచి 20 కోట్ల మంది (15.5 కోట్ల మంది వయోజనులు, 4.5 కోట్ల మంది కౌమార వయస్కులు) వాటిని పాటించడంలో విఫలమవుతున్నారు. డాల్‌బెర్గ్ వారి 'స్టేట్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ' (సాపా) నివేదిక తాజాగా ఈ సంగతి వెల్లడించింది. ఈ నివేదిక ఆందోళన కలిగించడమే కాక, ఆటలు, వ్యాయామం విషయంలో భారతీయులు శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. నిజానికి, ఇలాంటి జాతీయ స్థాయి సర్వే జరగడం ఇదే తొలిసారి. మేధావుల బృందమైన 'డాల్ బెర్గ్ అడ్వైజర్స్', స్వచ్ఛంద సంస్థ 'స్పోర్ట్స్ అండ్ సొసైటీ యాక్సలరేటర్' సంయుక్తంగా జరిపిన ఈ అధ్యయనం అనేక ఆందోళనకరమైన ధోరణులను వెల్లడించింది. మన దేశంలో వయోజనుల్లోని కాస్తంత పెద్దవారిలో 48 శాతం మంది ఆటల లాంటి శారీరక శ్రమ చేసేందుకు తమ వయసు మీద పడింది అనేస్తున్నారట. ఇంకా చిత్రం ఆటలు ఆడపిల్లలకు సురక్షితం కాదన్న అభిప్రాయంలో 45 శాతం మంది ఉన్నారట. అలాగే, శారీరక శ్రమ చేయడం ఋతుస్రావ మహిళలకు నష్టదాయకమనీ, ఒంటికి దెబ్బలు తగిలితే వివాహ అవకాశాలు దెబ్బ తింటాయనీ, భౌతిక శ్రమ వల్ల పెళ్ళయిన అమ్మాయిలకు గర్భస్రావం అవుతుందనీ... ఇలా రకరకాల దురభిప్రాయాలు నెలకొన్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో... అలాగే పురుషులతో పోలిస్తే మహిళల్లో శారీరక శ్రమ బాగా తక్కువవడం గమనార్హం. దీనికి కారణాలు లేకపోలేదు. శారీరక శ్రమ చేసేందుకు అనుకూలంగా ఉద్యానాలు, మైదానాల లాంటి బహిరంగ ప్రదేశాలు పట్టణాల్లో కరవై పోయాయి. అందువల్ల గ్రామాలతో పోల్చి చూసినప్పుడు పట్టణాల్లో శారీరక శ్రమ రాహిత్యం రెట్టింపు ఉంటోంది. నగర జనాభా మరీ అతి సున్నితంగా తయారైంది. ఇక, మన భారతీయ మహిళల్లో... నూటికి 75 మందికి రకరకాల ఇంటిపనుల్లోనే సమయమంతా గడిచిపోతుంది. ఫలితంగా వారికి వ్యాయామం చేసేందుకు తీరిక దొరకని పరిస్థితి. ఈ కారణాలన్నీ కలిసి కొంప ముంచుతున్నాయి. జీవనశైలి వ్యాధులకు దారి తీస్తున్నాయి. చాలామంది రోజూ నడుస్తున్నామంటారు. నడక వల్ల ప్రయోజనాలు ఉన్నాయి కానీ, ఆరోగ్యవంతమైన శరీరానికి అదొక్కటే సరిపోదని నిపుణుల ఉవాచ. తాజా సర్వే ఒక్కటే కాదు... ప్రతిష్ఠాత్మక 'లాన్సెట్' పత్రికలో ఇటీవలే ప్రచురితమైన మరో అధ్యయనం సైతం భారతీయ వయోజనుల్లో నూటికి 50 మంది శారీరకంగా తగినంత శ్రమ చేయట్లేదని పేర్కొంది. అంతంత మాత్రపు శారీరక శ్రమతోనే వయోజనులు సరిపెట్టుకొంటున్న ధోరణి ఉన్నతాదాయాలుండే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధానంగా కనిపిస్తోంది. ఆ తరువాత రెండోస్థానంలో దక్షిణాసియా ప్రాంతం నిలిచింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సహా పలువురు అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం చెబుతున్న మాట. ఆందోళనకరమైన అంశం ఏమిటంటే... మన దేశంలోని వయోజనుల (కనీసం 18 ఏళ్ళు, ఆపైన ఉన్నవారి)లో పెద్దగా శారీరక శ్రమ చేయని సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. 2000 నాటికి అలాంటివారు 22 శాతం పైచిలుకు ఉంటే, 2010 నాటికి వారు 34 శాతం దాకా పెరిగారు. 2022 నాటికి 50 శాతం దాకా చేరారు. ఇలాగే కొనసాగితే... 2030 నాటికల్లా ఇలాంటివాళ్ళు ఏకంగా 60 శాతానికి చేరతారని అంచనా. ఇది శారీరక, మానసిక ఆరోగ్యపరంగానే కాదు... సామాజికంగానూ ప్రమాదఘంటికే! రోజూ బద్ధకంగా, శారీరక శ్రమ లేకుండా గడిపేస్తుంటే... మధుమేహం, గుండెజబ్బు వచ్చే ముప్పుంది. నిజానికి, ఎంతసేపూ కదలకుండా కూర్చొనే జీవనశైలి, శారీరక శ్రమ అంతకంతకూ తగ్గిపోవడం వల్ల ప్రపంచమంతటా ఈ జబ్బుల బారినపడుతున్నవారు పెరుగుతున్నారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై భారం పడుతోందని డబ్ల్యూహెచ్‌ఓ మాట. అంతేకాదు... ఈ బద్ధకపు జీవన విధానం వల్ల మన దేశంలో దాదాపు 25.4 కోట్లమందికి పైగా స్థూలకాయంతో, 18.5 కోట్ల మంది దాకా 'చెడు కొలెస్ట్రాల్'తో బాధపడుతున్నట్టు వెల్లడైంది. ఆరోగ్యానికే కాదు... దేశ ఆర్థిక బలిమికీ శారీరకంగా చురుకుదనం అత్యంత కీలకం. మన దేశ జనాభా మొత్తం శ్రమకు నడుంబిగిస్తే, 2047 నాటికి దేశ స్థూల జాతీయోత్పత్తి రూ. 15 ట్రిలియన్లు దాటిపోతుందని అంచనా. స్థూలకాయం, లాంటి జబ్బులు తగ్గడమే కాదు, వాటి కోసం ఖర్చు చేస్తున్న రూ. 30 ట్రిలియన్లు ఆదా అవుతాయి. లెక్కతీస్తే, ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది తగిన శారీరక శ్రమ చేయక చెరుపు చేస్తున్నారు, చేసుకుంటున్నారు. ఇక, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాల్ని బట్టి చూసినా శారీరక శ్రమరాహిత్యం అత్యధికంగా ఉన్న 195 దేశాల్లో భారత్ 12వ స్థానంలో నిలిచిందని 'లాన్సెట్' అధ్యయనం. రోజువారీ వ్యాయామంతో సమయం వృథా అనీ, ర్యాంకుల చదువులతోనే జీవితంలో పైకి వస్తామనీ, ఆటలు అందుకు ఆటంకమనీ భావించే తల్లితండ్రుల ఆలోచనా ధోరణి ఇకనైనా మారాల్సి ఉంది. మనమైనా, మన దేశమైనా పైకి రావాలంటే... మనుషుల శారీరక, మానసిక ఆరోగ్యమే కీలకం. ప్రభుత్వాలు అది గుర్తించి ఆటలతో మేళవించిన విద్యా ప్రణాళికను తప్పనిసరి చేయాలి. పౌరుల కోసం వ్యాయామ కేంద్రాల వసతులూ పెంచాలి. ఎందుకంటే, జీవన సౌంద ర్యమే కాదు... జగమంతటినీ లక్ష్మీనివాసంగా మార్చే మహత్తూ శ్రమశక్తిదే మరి!

# 20న తెలంగాణ కేబినెట్ భేటీ : హైడ్రాతోపాటు కీలక అంశాలపై నిర్ణయం

అమరావతి : సెప్టెంబర్ 20న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, పంటల బీమా, రైతు భరోసా, హైడ్రాకు చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్? జారీకి ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

**దీంతో పాటు వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.**

చెరువులు, నాలాల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రా ఇప్పటివరకు 99 జీవో ద్వారా మాత్రమే కొనసాగుతోంది. ఈ సంస్థ ఎఫ్?టీఎల్?లో ఉన్న ఆక్రమణలను తొలగిస్తుంటే కొందరు అడ్డుకొని హైడ్రాకు కూల్చివేతల అధికారం లేదంటూ హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రాకు చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్? అంశంపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు, తెలంగాణలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. అయితే, రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తంలో ఉన్న రుణాలు ఇంకా మాఫీ కాలేదు. దీంతో వారికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. రైతుబంధు స్థానంలో రైతుభరోసాను పంట పెట్టుబడుల కోసం ప్రవేశపెట్టనుంది. దీనికి సంబంధించిన అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయాలు సేకరణ చేపట్టనుంది. ప్రస్తుతం వానాకాలం పంట ముగింపు దశకు చేరుతున్న క్రమంలో వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. ఈ మేరకు పంటలు వేసిన వారికే సాయం చేస్తామని ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. దీనిపై మంత్రి వర్గం చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక, ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. గ్రామాలు పట్టణాలు అనే తేడాలేకుండా వరద ప్రభావిత ప్రజలు ముంపుతో భారీగా నష్టపోయారు. ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ



మేరకు కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని పరిశీలించింది. దీనిపై కేంద్రం ఉదారంగా సాయం చేయాలని మంత్రివర్గం తీర్మానం చేయనుంది. పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారీలో పారదర్శకతను పెంచడానికి ఇప్పటివరకున్న అర్హతలను సవరించాలనే ప్రతిపాదనపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. రేషన్‌కార్డులతో సంబంధం లేకుండానే సాధారణ ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలను సులభంగా అందించడానికి ఆరోగ్య కార్డుల జారీకి ఆమోదం తెలపనున్నట్లు తెలిసింది. మరోవైపు, తెలంగాణ రాష్ట్రంలో కులగణనను మూడు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఈ కులగణన చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు కులగణనకు సంబంధించిన సర్వే మార్గదర్శకాలు మంత్రివర్గ భేటీలో ఆమోదించనుంది.

# ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా: మహిళకు ఛాన్స్ - ముళ్ల కిరీటధారణకు సిద్ధం..?!




ఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. ఇంకో రెండు రోజుల్లో తన పదవికి రాజీనామా చేయబోతోన్నట్లు వెల్లడించారు. ప్రజలు మళ్లీ కొత్తగా ఓటు ద్వారా తీర్పు ఇచ్చేంత వరకూ తాను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబోననీ తేల్చి చెప్పారు. ప్రజలు ఎలాంటి తీర్పును ఇచ్చినా దానికి కట్టుబడి ఉంటానని, శిరసా వహిస్తానని అన్నారు.

ఎన్నికల తరువాతే..

ప్రస్తుతం ఆయన ఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఢిల్లీ అసెంబ్లీకి కొత్తగా ఎన్నికలను నిర్వహించిన తరువాతే తాను ముఖ్యమంత్రిగా ఆ సీటులో కూర్చుంటానంటూ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిజ్ఞ చేశారు.

నిర్దోషిగా నిరూపించుకుంటా..

తాజాగా ఆయన పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు సంధించారు. మద్యం పాలసీ కుంభకోణం, మనీలాండరింగ్ వంటి లేనిపోని ఆరోపణలు చేశారని, వాటిల్లో ఏ ఒక్కటి కూడా నిరూపితం కాలేదని అన్నారు.

రెండు రోజుల్లో..

బీజేపీ నాయకులు చేసినవన్నీ కూడా ఆరోపణలే అనే విషయాన్ని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని కేజ్రీవాల్ అన్నారు. అందుకే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోతోన్నానని, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. తాను నిజాయితీపరుడినని ప్రజలు భావిస్తే ఓటు వేస్తారని, అప్పుడే ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటానని అన్నారు. కొత్త ముఖ్యమంత్రి ఎవరనేది రెండు మూడు రోజుల్లో నిర్ణయిస్తామని పేర్కొన్నారు.

కొత్త సీఎం ఎవరు?

తాజా పరిణామాలతో ఇక అరవింద్ కేజ్రీవాల్ వారసుడు ఎవరనేది చర్చనీయాంశమౌతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ముళ్ల కిరీటంలా తయారైన ముఖ్యమంత్రి పదవిలో ఎవరు కూర్చుంటారనేది ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పదవి కోసం ఆమ్ ఆద్మీ పార్టీ నలుగురు పేర్లను పరిశీలనలోకి తీసుకుంది.

మహిళకు ఛాన్స్?

కేజ్రీవాల్ వారసురాలిగా ఢిల్లీ గద్దెను ఎక్కబోయే ఎక్కువ అవకాశాలు మంత్రి ఆతిషికే ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో ఆమె అయిదు మంత్రిత్వ శాఖలను పర్యవేక్షిస్తోన్నారు. మహిళా శిశు సంక్షేమం, విద్య, పర్యాటకం, ఆర్ట్స్, కల్చర్, లాంగ్వేజ్, పబ్లిక్ వర్క్స్, విద్యుత్ శాఖల మంత్రిగా ఉన్నారు. కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు చురుగ్గా వ్యవహరించారు. బీజేపీ ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టగలిగారు.

కైలాష్ గెహాట్..

మరో మంత్రి కైలాష్ గెహ్లాట్ పేరు కూడా వినిపిస్తోంది. న్యాయ, శాసన సభా వ్యవహారాలు, రవాణా, పరిపాలన సంస్కరణలు, ఐటీ, రెవెన్యూ, ఆర్థికం, ప్లానింగ్ మంత్రిత్వ శాఖలు ప్రస్తుతం కైలాష్ గెహ్లాట్ పర్యవేక్షణలో ఉన్నాయి.

సౌరభ్ భరద్వాజ్..


మరో మంత్రి సౌరభ్ భరద్వాజ్ పేరు కూడా విస్తృతంగా వినిపిస్తోంది. విజిలెన్స్, సర్వీసులు, ప్రజారోగ్యం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, నీటి పారుదల, వరద నియంత్రణ, మంచినీటి సరఫరా శాఖలకు ఆయన మంత్రిగా వ్యవహరిస్తోన్నారు.

గోపాల్ రాయ్..

మరో సీనియర్ నేత, మంత్రి గోపాల్ రాయ్ పేరు ప్రచారంలో ఉంది. ఢిల్లీ అభివృద్ధి, సాధారణ పరిపాలన, పర్యావరణం, అటవీ, దేశ రాజధాని పరిధిలో వన్యప్రాణుల సంరక్షణ మంత్రిత్వ శాఖలు ఆయన చేతిలో ఉన్నాయి. వీళ్లందరూ కూడా అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్తులే. ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం నుంచి అందులో కొనసాగుతున్న వాళ్లే.

# 2 ఎకరాలు.. 2 లక్షల కోట్లు.. చంద్రబాబుపై యాంకర్ శ్యామల ఫైర్

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సినీ పరిశ్రమకు గట్టి వాయిస్‌గా నిలబడిన వారిలో యాంకర్ శ్యామల ఒకరు. వైఎస్ కుటుంబంతో సత్సంబంధాలు ఉండటంతో జగన్‌కు గట్టి మద్ధతుదారుగా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేశారు. ప్రస్తుతం ఏపీలో టీడీపీ - జనసేన- బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో శ్యామల సైలెంట్ అయ్యారు. అయితే ఆమె సేవలను గుర్తించిన జగన్ తాజాగా శ్యామలకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాల్లోకి వెళితే.. తన షోలు, సినిమా ఈవెంట్లు, సినిమాల్లో చిన్నాచితకా ఈవెంట్లతో మంచి పాపులారిటీ సంపాదించారు శ్యామల. క్లీవేజ్ షోకు దూరంగా సాంప్రదాయబద్ధంగా కనిపించేవారు. పెళ్లయి, ఓ బిడ్డకు తల్లయినా శ్యామల అందం కొంచెం కూడా తగ్గలేదు. తన భర్త నరసింహారెడ్డి వైసీపీకి మద్ధతుదారు కావడంతో ఆమె కూడా ఆయన అడుగుజాడల్లోనే నడిచారు. వైఎస్ కుటుంబంతో శ్యామల ఫ్యామిలీకి సన్నిహిత సంబంధాలున్నాయి. జగన్, షర్మిల పాదయాత్రలలో నరసింహారెడ్డి, శ్యామల కనిపించిన సంగతి తెలిసిందే. జగన్మోహన్ రెడ్డికి వీరాభిమాని అయిన శ్యామల.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైసీపీ తరపున ప్రచారం చేశారు . ఈ సందర్భంగా ఓ ఛానెల్‌లో మాట్లాడుతూ .. ముసలి తోడేలు, గుంట నక్క కథ చెప్పింది. ఇది పరోక్షంగా చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌లను ఉద్దేశించినదేనంటూ రెండు పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. తీరా ఎన్నికలు ముగిసి కూటమి అధికారంలోకి రావడంతో తనకు బెదిరింపులు వస్తున్నాయని, చాలా భయమేస్తోందని తనను బతకనీయండి అన్నా అంటూ శ్యామల ఓ వీడియో రిలీజ్ చేశారు. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీ ప్రక్షాళనపై దృష్టిపెట్టిన వైఎస్ జగన్ .. పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాల కార్యవర్గాలను మారుస్తున్నారు. తాజాగా పార్టీ వాయిస్‌ని బలంగా వినిపించే వారికి కీలక బాధ్యతలు కట్టబెడుతున్నారు జగన్. దీనిలో భాగంగా కొత్తగా నలుగురిని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమించారు. వారే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావు, ఆర్కే రోజా, యాంకర్ శ్యామల. దీనిపై స్పందించిన శ్యాంకర్. తనను పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినందుకు వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా పదవి దక్కిందో లేదో వెంటనే





యాక్షన్‌లోకి దిగిపోయారు శ్యామల. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలకు సాయం చేసే విషయంలో జగన్‌మోహన్ రెడ్డిపై పిల్లికి కూడా బిచ్చం వేయని చంద్రబాబు, నారా లోకేష్‌ల సన్నాయి నొక్కులు చూస్తుంటే నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. 2 ఎకరాల నుంచి రూ.2 లక్షల కోట్లకు పైగా సంపాదించుకున్న చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఎంతమందికి సాయపడ్డారని శ్యామల ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ప్రతీకార దాడుల్లో నష్టపోయిన 200 మందికి పైగా బాధిత కుటుంబాలకు వైఎస్ జగన్ సాయాన్ని అందించారని ఆమె తెలిపారు. విశాఖలోని ఓ ఫార్మా కంపెనీలో జరిగిన పేలుడులో 17 మంది చనిపోతే.. ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షలు, గాయపడ్డ 41 మందికి లక్ష చొప్పున జగన్ సాయం అందించారని శ్యామల వెల్లడించారు. విజయవాడలోని వరద బాధితులకు ఇప్పటికీ సాయం అందుతోందని, పులివెందులోని వెంకటప్ప స్కూల్‌లో ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మరి శ్యామల వ్యాఖ్యలకు టీడీపీ నుంచి ఎలాంటి కౌంటర్ వస్తుందో వేచి చూడాలి.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
సోమవారం - 16 - సెప్టెంబర్- 2024

## జార్ఖండ్‌కు ఆ మూడు పార్టీలు శత్రువులు: మోదీ



రాంచీ: జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ పార్టీలు జార?ండ్ రాష్ట్రానికి.. అతిపెద్ద శత్రువులని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జార?ండ్‌ను కాంగ్రెస్ చాలా కాలంగా ద్వేషిస్తోందని చెబుతూనే.. ఆర్జేడీ ఇప్పటికీ రాష్ట్ర ఏర్పాటుపై ప్రతీకారం కోరు కుంటోందని అన్నారు. ప్రధాని మోదీ జార?ండ్‌లోని ఆదివారం నిర్వహించిన ఓ సభలో మాట్లాడారు. "అధికార జేఎంఎం పార్టీ ఆదివాసీ వర్గాలకు ద్రోహం చేస్తోంది. ఆదివాసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వారు ఇప్పుడు ఆ వర్గాల అటవీ భూమిని ఆక్రమించినవారితో చేతులు కలుపుతోంది. బంగ్లాదేశ్, రోహింగ్యా చొరబాటుదారుతో అధికార పార్టీ సంబంధాలు ఏర్పరుచుకుంటోంది. అంతే కాకుండా బుజ్జగింపు రాజకీయాలపై చేయటంలో అధికార జేఎంఎం పార్టీ కాంగ్రెస్ పార్టీని సైతం అధిగమించింది. బుజ్జగింపు రాజకీయం మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా. దళితుల, గిరిజనులు వెనుకబడిన వర్గాల ప్రయోజనాలను దెబ్బతీసి.. వారికి ద్రోహం చేయటమే కాంగ్రెస్ పార్టీ అజెండా. ప్రస్తుతం అదే విధమైన ద్రోహం జేఎంఎం చర్యలలో స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు. " జేఎంఎం ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో జార?ండ్‌ను దోచుకోవడం, అవినీతిపై మాత్రమే దృష్టి సారించింది. ఏ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. నీరు, అడవులు, భూమి అన్నింటిలో అవినీతికి పాల్పడింది. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత అవినీతి, అక్రమాలకు సంబంధించిన ఈ కేసులన్నీ క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తామని హామీ ఇస్తున్నా. కొన్ని నెలల తర్వాత జార?ండ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సమస్యలను పరిష్కరిస్తాం. కొత్త పరిపాలనలో జవాబుదారీతనం, న్యాయాన్ని తీసుకురావాలనే బలమైన ఉద్దేశం మాది. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే ఏకైక పార్టీ బీజేపీ' అని మోదీ అన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ జార?ండ్‌లోని రాంచీలో రూ.660 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. టాటానగర్ నుంచి ప్రధాని మోదీ.. ఆరు వందే భారత్ రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు.

## ప్రభుత్వాన్ని జైలు నుంచే నడవపచ్చని నిరూపించాం: కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు వచ్చాక తొలిసారి ఆదివారం పార్టీ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో సంభాషించారు. తనకు జైల్లో పుస్తకాలు చదవడానికి, ఆలో చించ డానికి చాలా సమయం దొరి కిందని కేజ్రీవాల్ అన్నారు. తాను గీతను చాలాసార్లు చదివానని, ఈ రోజు నేను మీ ముందుకు 'భగత్ సింగ్ జైల్ డైరీ'తీసుకువచ్చానని అన్నారు. భగత్ సింగ్ జైలులో చాలా లేఖలు రాశారు. భగత్ సింగ్ బలిదానం జరిగిన 95 ఏళ్ల తర్వాత ఒక విప్లవ ముఖ్యమంత్రి జైలుకు వెళ్లాడు. నేను ఎల్‌జీకి జైలు నుంచి ఒక లేఖ రాశాను. జాతీయ జెండా ఎగురవేసేందుకు అతిషీకి అనుమతివ్వాలని ఆగస్టు 15వ తేదీకి ముందు లేఖ రాశాను. ఆ లేఖ ఎల్‌జీకి అందలేదు. మరోసారి లేఖ రాస్తే కుటుంబ సభ్యులను కలిసే అవకాశాన్ని నిలిపివేస్తామని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచాక తమకంటే క్రూరమైన పాలకుడు ఈ దేశానికి వస్తాడని బ్రిటీష్ వారు కూడా ఊహించి ఉండరు అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు ఒకరోజు సందీప్ పాఠక్ తనను కలవడానికి వచ్చాడు. అతను నాతో రాజకీయాల గురించి మాట్లాడాడు. దేశంలో ఏమి జరుగుతోంది, పార్టీలో ఏమి జరుగుతోంది అని నేను అడిగాను. ఇది జరిగాక సందీప్ పాఠక్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. ఆమ్ ఆద్మీ పార్టీని విచ్ఛిన్నం చేయడం, కేజ్రీవాల్ ధైర్యాన్ని దెబ్బతీయడం వారి లక్ష్యం. వారు ఒక ఫార్ములా తయారుచేశారు. కేజ్రీవాల్‌ను జైలుకు పంపితే ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే ఫీలింగ్‌లో ఉన్నారు. అయితే మా పార్టీ విచ్ఛిన్నం కాలేదు. మా ఎమ్మెల్యేలు విచ్ఛిన్నం కాలేదు. వారి పెద్ద కుట్రలకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఆమ్ ఆద్మీ పార్టీకి మాత్రమే ఉంది.

ప్రభుత్వాన్ని జైలు నుంచే నడపవచ్చని నిరూపించామని కేజ్రీవాల్ అన్నారు.

ప్రభుత్వాన్ని జైలు లోపల నుండి ఎందుకు నడపకూడదని సుప్రీంకోర్టు

ధర్మాసనం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అప్పుడు మేము ప్రభుత్వాన్ని నడపగలమని నిరూపించాం. బీజేపీయేతర ముఖ్యమంత్రులందరికీ నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పుడైనా మిమ్మల్ని అరెస్టు చేసే ప్రయత్నం జరిగితే భయపడవద్దు. ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీకి వారి కుట్రలన్నింటిని తిప్పికొట్టే శక్తి ఉంది ఎందుకంటే మనం నిజాయితీపరులం. వారు నిజాయితీ లేనివారు కాబట్టి మన నిజాయితీకి భయపడతారని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. సెబీ చీఫ్‌పై మరోసారి కాంగ్రెస్ ఆరోపణలు

## కౌశిక్ రెడ్డి ఎపిసోడ్.. సీఎం రేవంత్ వార్నింగ్



హైదరాబాద్: తెలంగాణలో అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి దాడుల ఎపిసోడ్‌పై రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాళ్లు ఎవరి జోలికి వెళ్లారు.. అదే సమయంలో ఎవరైనా మా వాళ్ల జోలికి వస్తే ఊరుకోరు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా, గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాను. మహేష్ కుమార్ గౌడ్ సౌమ్యుడు.. ఏం కాదు అనుకోకండి. మహేష్ గౌడ్ వెనుక నేను ఉంటాను. మా వాళ్లు ఎవరి జోలికి పోరు.. ఎవరైనా వస్తే ఊరుకోరు. రా చూసుకుందామని కౌశిక్ రెడ్డి ఎందుకు సవాల్ చేశాడు. వెళ్లి వీపు పగలకొడితే.. కొట్టారు అంటారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా అంశాన్ని సీఎం రేవంత్ మళ్లీ తెరపైకి తెచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అని నిరూపించాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రైతులకు రుణమాఫీ చేశాం. ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. రూ.2లక్షలు మాఫీ చేస్తామని చెప్పి.. చేసి చూపించాం. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. రూ.2లక్షలు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామన్నారు. రైతు రుణమాఫీపై ఆనాడు హామీ ఇచ్చాం.. అమలు చేసి చూపించాం. రాజీనామా సవాల్ చేసిన వాళ్లు ఎక్కడికి పోయారు. రాజీనామా చేయకుండా ఎక్కడ దాకున్నారు. రుణమాఫీ అయిన రైతుల వివరాలు హరీష్‌రావుకు పంపిస్తాం. మొన్నటి గెలుపు సెమీ ఫైనల్ మాత్రమే. 2029లో ఫైనల్స్ ఉన్నాయి. మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్టు' అంటూ కామెంట్స్ చేశారు.

'మీ కంటే పాలన మాకే బాగా తెలుసు': కేటీఆర్‌కు మంత్రి పొన్నం కౌంటర్

## ఓటుకు నోటు కేసు.. కేటీఆర్‌కు బండి సంజయ్ కౌంటర్



హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పొలిటికల్ కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే కదా ఓటుకు నోటు కేసు నమోదు చేసి విచారణ పూర్తి చేయలేకపోయింది. ఇది మీ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. కాగా, బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా..'ఓటుకు నోటు కేసు నమోదు చేసి విచారణ పూర్తి చేయలేకపోయింది గత మీ ప్రభుత్వమే కేటీఆర్. 2015 నుంచి కేసును పూర్తి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. ట్విట్టర్‌లో స్టార్ డం కోసం కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని లాగుతున్నారు. మీరు నిజంగా న్యాయం జరగాలని కోరుకుంటే ఓటుకు నోటు కేసును సీబీఐకి లేదా ఈడీకి బదిలీ చేసి ఉండాల్సింది. కేటీఆర్ వ్యవహారం రాహుల్ గాంధీ లేని లోటు భర్తీ చేస్తున్నట్లు ఉంది' అంటూ ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా.. అంతకుముందు బండి సంజయ్‌పై కేటీఆర్ కీలక కామెంట్స్ చేశారు. 'బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్‌ను జైల్లో వేసేవాళ్లం. అంకుశం సినిమాలో రాంరెడ్డి లాగా గుంజుకుపోయేటోళ్లం' అంటూ బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్..'బీఆర్ఎస్ నాయకులను, ముఖ్యంగా కేసీఆర్ గారిని జైల్లో పెట్టడం పట్ల మీకున్న అత్యుత్సాహాన్ని నేను అర్థం చేసుకోగలను. కానీ ఓటుకు నోటు స్కామ్‌లో కెమెరాకు చిక్కిన వ్యక్తి ఇప్పటికీ స్వేచ్ఛగా ఎలా తిరుగుతున్నాడో చెప్పండి! మీరు ప్రశ్నించలేదు. బహుశా బడే భాయ్ (ప్రధాని మోదీ), ఛోటే భాయ్ (సీఎం రేవంత్) మధ్య సంబంధాన్ని మీరు ఇంకొంచెం ఎక్కువగా దర్యాప్తు చేయాలేమో కదా?. కొన్నేళ్లుగా అన్ని సాక్ష్యాలు స్పష్టంగా బయటకు కనిపిస్తున్నప్పటికీ ఛోటే భాయ్ ఎందుకు జైలులో లేడు!. ఇన్నాళ్లూ కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ కాదా?. మిమ్మల్ని ఆపేది ఏది? ఎవరు? అంటూ ప్రశ్నించారు.

## ప్రతిపక్ష కూటమి నన్ను ప్రధానిగా ఉండమంది: నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ: దేశంలో ఎక్స్‌ప్రెస్ వేలు, జాతీయ రహదారులపై ప్రయాణం చేస్తుంటే అందరికీ గుర్తొచ్చే పేరు నితిన్ గడ్కరీ. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రిగా ఆయన పనితీరును ప్రతిపక్షాలు సైతం ప్రశంసిస్తున్నాయి. దేశాభివృద్ధికి రహదారులే కీలక చోదకశక్తి అని భావించే ఆయన దేశంలోని అన్ని మూలలా మెరుగైన రోడ్డు సదుపాయం కల్పిస్తున్నారు. శరవేగంగా పనులు పూర్తయ్యేలా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ వరుసగా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సైతం ఆయన ఈ శాఖకు మంత్రిగా కొనసాగుతున్నారు. ఒక శాఖకు మంత్రిగా ఉంటేనే ఆ శాఖ పనులను ఇంతగా పరుగులు పెట్టిస్తున్నవాడు ఏకంగా ప్రధాన మంత్రిగా ఉంటే ఇంకెలా ఉంటుంది? ఈ ఆలోచన బీజేపీలోనో లేక ఆ పార్టీ అభిమానుల్లోనో కలిగితే అందులో వింతేమీ ఉండదు. కానీ నితిన్ గడ్కరీని ప్రధాన మంత్రిగా ఉండాలని ఓ విపక్ష నేత కోరుకున్నారట. అంతేకాదు.. 'మీరు ప్రధానిగా ఉండండి, మేము (విపక్షం) మీకు మద్ధతిస్తాం' అంటూ బంపర్ ఆఫర్ కూడా ఇచ్చారట. ఈ విషయాన్ని స్వయంగా నితిన్ గడ్కరీయే వెల్లడించారు. శనివారం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ జర్నలిజం అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, అక్కడ ఈ సంచలన విషయాన్ని బహిర్గతం చేశారు. తనను సంప్రదించిన నేత పేరును బహిర్గతం చేయనప్పటికీ.. ఆయన చేసిన ప్రతిపాదన ఏంటన్నది వివరించారు. సరిగ్గా 2024 సార్వత్రిక ఎన్నికల వేళ ఓ ప్రతిపక్ష నేత తనను సంప్రదించారని, ప్రధాని అభ్యర్థిగా తాను ఉన్నట్టయితే తమ కూటమి కూడా మద్దతిస్తుందని చెప్పారని గడ్కరీ అన్నారు. అయితే తాను ఆ ఆఫర్‌ను తిరస్కరించానని వెల్లడించారు. 'నేను ఒక భావజాలం, సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నాను. ఆ ప్రకారమే నడచుకుంటాను. నాకు పార్టీ ఎన్నో ఇచ్చింది. కలలో సైతం ఊహించనన్ని అవకాశాలు కల్పించింది. నన్ను ఎలాంటి ఆఫర్ కూడా ప్రలోభపెట్టలేదు' అని తాను ఆ నేతకు స్పష్టం చేసినట్టుగా గడ్కరీ తెలిపారు. తానెప్పుడూ ప్రధాని పదవి కోరుకోలేదని, ఆ పదవి కోసం తాపత్రాయ పడలేదని తెలిపారు. తాను పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని అన్నారు.

### పార్టీ జాతీయ అధ్యక్షుడిగా..

గడ్కరీ భారతీయ జనతా పార్టీకి జాతీయ అధ్యక్షులుగా కీలక సమయంలో సేవలు అందించారు. అప్పటికి వరుసగా 2 పర్యాయాలు సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన స్థితిలో 2009 డిసెంబర్‌లో సారథ్య బాధ్యతల్ని చేపట్టారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా అంత్యోదయ వంటి పార్టీ మూల సిద్ధాంతాలకు తగ్గట్టుగా ఆయన కృషి చేశారు. బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు అభివృద్ధి విషయంలో కీలక సూచనలు చేస్తూ పార్టీలో వివిధ విభాగాలను ఏర్పాటు చేశారు. పార్టీ అధినేతగా ఆయన దేశాభివృద్ధికి ప్రైవేటీకరణ అవసరమని గట్టిగా నొక్కి చెప్పారు. 2013 జనవరి వరకు పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన 2014 సార్వత్రిక ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేశారు. పార్టీ జాతీయ నాయకత్వంలో సీనియర్ నేతల్లో ఒకరిగా ఉన్న ఆయన పేరు గతంలోనూ ప్రధాని రేసులో వినిపించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాకపోతే, మిత్రపక్షాలు ప్రధానిగా గడ్కరీ పేరునే ప్రతిపాదించే అవకాశం ఉందంటూ కూడా కథనాలు వచ్చాయి. అయితే గడ్కరీ మాత్రం పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి కట్టుబడి ఎలాంటి ప్రలోభాగాలకు గురికాకుండా తనకు అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు.

## తమిళనాట మరో పొలిటికల్ తుఫాన్.. విజయ్ పొలిటికల్ జర్నీలో బీజేపీ పాత్ర ఏంటి



ఢిల్లీ : 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికలు.. ఒక పవర్‌స్టార్ పొలిటికల్ లైఫ్‌ని బిగ్‌స్కేల్‌లో ఆవిష్కరించేశాయి. వంద శాతం స్ట్రయిక్ రేట్‌తో నేషనల్ బిగ్ బ్రేకింగ్ అయ్యారు పీకే. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు.. సౌత్ నుంచి మరో పవర్‌ఫుల్ స్టార్‌ని పొలిటికల్ ఎరేనాలో నిలబెట్టబోతున్నాయా..? మోదీ చేతుల మీదుగానే దేశానికి ఈ కటౌట్ గ్రాండ్‌గా పరిచయం కాబోతోందా..? తమిళ రాజకీయాల్ని ఒంటిచేత్తో శాసిస్తానంటున్న ఇళయ దళపతి పొలిటికల్ ఫ్యూచర్.. ఎలా ఉండబోతోంది..? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తమిళనాట ఇటీవలే కొత్త జెండా ఎగరేసి.. తమిళగ వెట్రి కళగం పేరుతో సరికొత్త పొలిటికల్ పార్టీ స్థాపించి.. నవయువ రాజకీయాలే లక్ష్యంగా బరిలో దిగిన హీరో విజయ్%ౌ% ద్రవిడ గడ్డ మీద హాట్‌ఫేవరిట్‌గా మారారు. గత నెల 22న రిలీజైన విజయ్ జెండా పాట.. అతడి అభిమానుల గుండెల్లో రీసౌండ్ ఇస్తూనే ఉంది. ఊరమాస్ పాలిటిక్స్‌కి అడ్డాగా.. పెద్దపెద్ద సూపర్‌స్టార్‌లకే పీచేముడ్ చూపించిన అరవ నేల మీద విజయ్ ఎలా నిలదొక్కుకుంటాడు..? ప్రత్యామ్నాయ శక్తిగా ఎలా ఎదుగుతాడు..? అనే చర్చ జరుగు తుండగానే తాజా అనౌన్స్‌మెంట్‌తో మళ్లీ తన స్టామినా ఏంటో ప్రూవ్ చేస్తున్నాడు విజయ్. విజనరీ డైరెక్టర్ హెచ్ వినోద్ కెప్టెన్సీలో, యంగ్ సెన్సేషన్ అనిరుధ్ మ్యూజిక్‌తో.. పక్కా పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతోంది విజయ్ 69వ మూవీ. కెరీర్‌లో నాకిదే చివరి అని ఆల్రెడీ అనౌన్స్ చేశారు కనుక.. కోలీవుడ్‌లో విజయ్ ఫ్యాన్స్‌కి పూనకాలు మొదలయ్యాయి. తమ హీరోను ఇకమీదట సీఎం కుర్చీలోనే చూస్తాం అనేంత ఆశలు రేకెత్తిస్తోంది ఈ మూమెంట్. నా గుండెల్లో కొలువున్న అభిమానులారా.. మీరే కనిపించే దేవుళ్లు%ౌ% నా ఫ్యాన్సే నా ప్రాణం%ౌ% అనే రొటీన్ డైలాగులు అందరూ కొట్టేవే. కానీ.. విజయ్ అంటే తమిళనాట యంగ్ ఆడియన్స్ గుండెల మీద పచ్చబొట్టు. అక్కడ పిల్లలు పుడితే విజయ్ పేరు పెట్టుకుంటారు.. విజయ్ పేరు మీద గుళ్లో అర్చన చేస్తారు. కరోనా టైమ్‌లో మూతబడబోతున్న థియేటర్లను కాపాడింది విజయ్ లే అని చెప్పుకుంటారు. విజయ్ ను చూడ్డం కాదు.. సెలబ్రేట్ చేసుకుంటాం%ౌ% విజయ్ నడిచే ఆ మూడు గంటలూ మాకొక జీవితం.. అంటారు. ఫుల్‌టైమ్ పొలిటీషియన్‌గా మారబోతున్న విజయ్.. 69వ మూవీ తర్వాత లకు గుడ్‌బై చెప్పబోతున్నారు. 2026 ఏప్రిల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోగా తన ఆఖరి పూర్తయ్యేలా కాల్‌షీట్లు సెట్ చేసుకున్నారు. అందుకే.. విజయ్ ఫ్యాన్స్‌లోనే కాదు.. తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్‌లో కూడా మోస్ట్ డిబేటబుల్ టాపిక్‌గా మారింది విజయ్ సిక్స్‌టీ నైన్త్ మూవీ. ఇన్నాళ్లూ డీఎంకెని దీటుగా ఎదుర్కొన్న అన్నాడీఎంకే ఇప్పుడు అమ్మను దూరం చేసుకుని అనాథలా మారింది. ఫలితం.. తమిళనాట పొలిటికల్ వ్యాక్యూమ్ ఏర్పడింది. మరో పెద్ద పార్టీకి చోటిచ్చేంతలా గ్యాప్ క్రియేటైందక్కడ. కొట్టుకున్నా మేమే.. తిట్టుకున్నా మేమే.. తర్వాత కౌగిలించుకున్నా మేమే.. అంటూ జాతీయ పార్టీల్ని దూరం పెట్టడం ఇక్కడి ప్రాంతీయ పార్టీల అలవాటు. తమిళ ఓటర్లు కూడా ద్రవిడ పార్టీలకే జైకొడతాయి తప్ప.. నేషనల్ పార్టీల్ని దగ్గరక్కూడా రానివ్వవు. అందుకే.. ఎంత ప్రయత్నించినా బీజేపీకి తమిళనాడులో రాజమార్గం పడలేదు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో అన్నామలై ఎక్స్‌పరిమెంట్ అట్టర్ ఫ్లాప్ కావడంతో ప్లాన్-%ది% కోసం చూస్తోంది బీజేపీ. అందులో భాగంగానే హీరో విజయ్‌ని పరోక్షంగా ఎంకరేజ్ చేస్తూ.. అతడి పాపులారిటీతో తామూ ఎదగాలన్న లక్ష్యంతో బ్యాక్‌డోర్ పాలిటిక్స్ షురూ చేస్తోందా? అన్న టాక్ నడుస్తోంది. బీజేపీకి అస్సలు మింగుడుపడని దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు కూడా ఒకటి. అక్కడ విజయ్ చేతులతో డోర్లు బద్దలుకొట్టించి.. పాగా వెయ్యాలని అమిత్‌షా బెటాలియన్ ప్లానేసిందట. ఒంటరిగా మారి.. బలమైన తోడు కోసం ఎదురుచూస్తున్న అన్నాడీఎంకేతో విజయ్ పార్టీకి పొత్తు కుదర్చడం, ఆవిధంగా స్టాలిన్ వ్యతిరేక ఓటుబ్యాంకును సమీకృతం చెయ్యడం.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విక్టరీ కొట్టడం.. ఇదీ కమలం పెద్దలేసుకున్న కొత్త స్కెచ్. సో.. ఏపీలో సూపర్ సక్సెస్సయిన కూటమి ఎక్స్‌పరిమెంట్‌నే తమిళనాడులో కూడా వర్కవుట్ చేసే ఆలోచనలో ఉంది బీజేపీ. ఇక్కడ పవన్‌కల్యాణ్.. అక్కడ విజయ్.. మిగతాదంతా సేమ్ టు సేమ్ అన్నమాట. మోదీ రాసుకున్న స్క్రిప్టును యాజిటీజ్ తెరకెక్కిస్తే.. విజయ్ పొలిటికల్ సూపర్‌హిట్టు కొట్టడం ఖాయమని తేల్చేశాయి తమిళ రాజకీయ విశ్లేషణలు.

## మరో ఎన్నికకు సిద్ధమైన ఉత్తర తెలంగాణ.. మొదలైన హడావిడి...

ఢిల్లీ: త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారనున్నాయి. ఇప్పటికే ఆశావాహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కాంగ్రెస్ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్సీ అవకాశం ఇస్తుందా లేదా అనేది ఆసక్తిగా మారింది. ఇక బిఆర్ఎస్,బిజెపి బలమైన అభ్యర్థులను బరిలో నిలుపేందుకు ప్లాన్ చేస్తున్నారు.. ఇండిపెండెంట్ అభ ర్థులు మేము సైతం అంటు న్నారు. మొత్తానికి ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా సాధారణ ఎన్నికలు తలపించు నున్నాయి..త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల పై ప్రధాన పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. ఇప్పటికే ఆశావాహులు పోటి చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండడంతో.. ఆయా పార్టీల మద్దతుదారులకు ట్రై యాంగిల్ ఫైట్ నెలకొనే అవకాశం ఉంది. కొన్ని నెలల్లోనే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి కాలం ముగియనుంది.అయితే అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి టిక్కెట్ ఇస్తుందా లేదా అనేది మాత్రం ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ అధికారంలో ఉండడం, గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ పరిధిలో ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలుండడంతో కలిసి వస్తుందని ఆశావాహులు భావిస్తున్నారట. దీంతో టిక్కెట్ పై ఆశలు పెరుగుతున్నాయి. అయితే కాంగ్రెస్ కొత్త వారికి అవకాశం ఇస్తుందా? లేదా జీవన్ రెడ్డికి ఛాన్స్ ఇస్తుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది.గతంలో కంటే పార్టీ బలం పుంజుకోవడంతో ఈసారి బలమైన అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చి గెలిపించుకోవాలని భారతీయ జనతా పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈసారి బీజేపీలోను ఆశావాహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. ప్రధానంగా సుగుణాకర్ రావు, రంజిత్ మోహన్, జగిత్యాల మాజి మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, బాస సత్యనారాయణ తోపాటు ఆదిలాబాద్, మెదక్, నిజామాబాదు కు చెందిన నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆశావాహులు పార్టీ టిక్కెట్ కోసం ఆశిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ లోనూ ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారు. కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్ ఇప్పటికే పోటిలో ఉన్నంటు ప్రచారం చేసుకుంటున్నారు. అదే విధంగా ప్రముఖ డాక్టర్ బీఎన్ రావు బీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారట. అయితే బీఆర్ఎస్ గెలిచే వారికి టిక్కెట్ ఇచ్చి.. వారికి సపోర్టుగా ముమ్మర ప్రచారం సాగించేలా ప్లాన్ చేస్తోందట.ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలను బరిలోకి నిలుపాలని ఇప్పటి నుంచే ప్లాన్ చేస్తుంటే.. ప్రముఖ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డిపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీకి సై అంటున్నారట. అయితే.. జాతీయ పార్టీలు టికెట్ ఇస్తే బరిలోకి దిగుతానని స్పష్టం చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈసారి రసవత్తరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులకు పోటీగా.. ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశం ఉంది. మరి టిక్కెట్ ఇవ్వకపోతే సిట్టింగ్ ఎమ్మెల్సీ రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.ఉత్తర తెలంగాణలో ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. ఇక్కడ మూడు పార్టీ లు బలంగా ఉన్నాయి. అంతేకాకుండా మూడు పార్టీల కీలక నేతలకు సవాలుగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పైచేయి సాధించగా. బీజేపీ ఎంపీ ఎన్నికల్లో ఈ ఎమ్మెల్సీ పరిధిలో నాలుగు ఎంపీ సీట్లు గెలిచి.. సత్తాను చాటింది. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా.. ఎంపీ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. దీంతో ఈ మూడు పార్టీలకు ఈ ఎన్నికలు కీలకంగా మారాయి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296